


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ప్రకాశం బాపట్ల

ఆదివారం | 29 జూన్ 2025 | పేజీలు 8


# ఆలయాల అభివృద్ధికి పెద్దపీట



## జగన్ హయాంలో దేవాలయాలపై దాడులు, చర్యలు శూన్యం

## అన్ని కులాల సంక్షేమం, అభివృద్ధే ధ్యేయంగా సుపరిపాలన

## రూ.50 లక్షలతో పృదులగిరి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో సిమెంట్ రోడ్డు

## ఎమ్మెల్యే ఉగ్రతో కలిసి ప్రారంభించిన మంత్రి డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి

మద్రిపూడి, మేజర్‌న్యూస్ : హిందూ ఆలయాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా.డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి అన్నారు. ప్రకాశం జిల్లా మద్రిపూడిలో శ్రీ పృదులగిరి లక్ష్మీనరసింహస్వామి ఆలయ సన్నిధిలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రూ.50 లక్షలతో నిర్మించిన సిమెంట్ రోడ్డును శనివారం మంత్రి డా.డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి ప్రారంభించారు. అనంతరం కొండపై ఆలయంలో కనిగిరి ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, స్థానిక నాయకులతో కలిసి మంత్రి నరసింహస్వామిని దర్శించుకుని



ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రికి అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం కొండ కింద మంత్రి డాక్టర్ స్వామి మీడియాతో మాట్లాడుతూ హిందూ ఆలయాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తోంది. వైసీపీ హయాంలో దేవాలయాలపై దాడులు జరిగినా చర్యలు లేవు. అన్ని మతాలకు గౌరవం, అన్ని కులాల సంక్షేమం, అభివృద్ధి ధ్యేయంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందని మంత్రి స్వామి తెలిపారు.



# సీఎంను కలసిన ఎమ్మెల్యే ముత్తుముల

**సూర్యప్రతినిధి, ఒంగోలు**

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్‌రెడ్డి శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గిద్దలూరు నియోజకవర్గంలో చేపట్టాల్సిన పలు కీలక అభివృద్ధి కార్యక్రమాలపై ముఖ్యమంత్రికి విన్నవించారు. ముఖ్యంగా గిద్దలూరు పట్టణంలోని సగిలేరు వాగుపై రిటైనింగ్ వాల్, చెక్ డ్యామ్ నిర్మాణం, కంభం చెరువు మరమ్మతులు, కాలువల శుభ్రత కోసం నిధుల మంజూరును కోరారు. సాగునీటి సమస్యలు తీరేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే, నియోజకవర్గంలో పామాయిల్ తోటల పెంపకాన్ని ప్రోత్సహిస్తూ రైతులకు సబ్సిడీ మంజూరు చేయాలని, కొనపల్లె నుంచి బెస్తవారిపేట, పాపినేనిపల్లి నుంచి కంభం వరకు లింక్ రోడ్లను డబ్లింగ్ చేయడం కోసం నిధుల కేటాయింపు అవసరమని తెలిపారు. గిద్దలూరు నగర పంచాయతీలో నగరవనం ఏర్పాటు, కొమరోలు ప్రైమరీ హెల్త్ సెంటర్‌ను కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌గా అప్‌గ్రేడ్ చేయడం వంటి అభివృద్ధి అంశాలపై కూడా సీఎం దృష్టికి తీసుకెళ్లారు. ఈ సమస్యలపై సీఎం చంద్రబాబు సానుకూలంగా స్పందిస్తూ, త్వరలోనే వీటిపై చొరవ తీసుకొని తగిన నిధులను మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు.



# కలెక్టర్‌ను కలిసిన ఎమ్మెల్యే దామచర్ల

## నియోజవర్గ సమస్యలు, అభివృద్ధి పనులపై చర్చ

ఒంగోలు, మేజర్‌న్యూస్: జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియాను ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఇరువురి మధ్య పలు అంశాలు చర్చకు వచ్చాయి. ప్రధానంగా ఒంగోలు నియోజకవర్గంలో సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. జరగాల్సిన అభివృద్ధి, జరుగుతున్న అభివృద్ధి పనులను వివరించారు. ఒంగోలు నియోజకవర్గ అభివృద్ధికి చేయాల్సిన ముందస్తు చర్యలపై కలెక్టర్‌తో ఎమ్మెల్యే దామచర్ల చర్చించారు.

# విద్యకే ప్రభుత్వం తొలి ప్రాధాన్యత

## విద్యాశాఖలో మంత్రి లోకేష్ విప్లవాత్మక మార్పులకు శ్రీకారం

## కూచిపూడి జెడ్పీ హైస్కూల్‌ను సందర్శించిన మంత్రి డాక్టర్ డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి

మద్రిపూడి, మేజర్‌న్యూస్: విద్యకే కూటమి ప్రభుత్వం మెదటి ప్రాధాన్యతనిస్తోందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి అన్నారు. శనివారం మండలంలోని కూచిపూడి జడ్పీ హైస్కూల్‌ను మంత్రి సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలో సౌకర్యాలు, బోధనా తీరును మంత్రి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర కిట్లపై విద్యార్థులు, తల్లిదండ్రులు సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ



సందర్భంగా మంత్రి మాట్లాడుతూ విద్యాశాఖలో మంత్రి లోకేశ్ విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టారు. ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉన్నా తల్లికి వందనం అమలు చేస్తున్నామన్నారు. వైసీపీ హయాంలో నాడు నేడు పేరుతో ప్రభుత్వ నిధుల్ని దోచుకోవడం తప్ప విద్యార్థులకు చేసిందేమీ లేదు. మద్రిపూడి హైస్కూలులో త్వరలో అదనపు భవనాలు నిర్మిస్తామని, విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తామని మంత్రి డాక్టర్ స్వామి అన్నారు.



**ఉపాధ్యాయులు బయోమెట్రిక్‌లో సమయపాలన పాటించాలి: డిఈవో**

8 లో...

# ఒంగోలులో పార్కుల అభివృద్ధికి చర్యలు

## రూ.75 లక్షలతో ఎన్టీఆర్ పార్కులో చేపట్టిన అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే దామచర్ల

ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఒంగోలు నగరంలో ఉన్న పార్కుల అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలతో ముందుకెళ్తున్నట్లు శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్ అన్నారు. 37వ డివిజన్ పరిధిలో ఉన్న ఎన్టీఆర్ పార్క్‌లో రూ.75 లక్షలతో చేపట్టిన పలు అభివృద్ధి పనులకు దామచర్ల ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దామచర్ల మాట్లాడుతూ నగర వాసులకు ఆహ్లాదకరమైన వాతావరణం అందించాలనే ఉద్దేశంతో నగరంలో పార్కులను అభివృద్ధి చేస్తున్నట్లు తెలియజేశారు.



త్వరలోనే అన్నీ పార్కులు సుందరంగా తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు. నగర ప్రజలు కూడా నగర అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మేయర్ గంగాడ సుజాత, కమిషనర్ వెంకటేశ్వర రావు, సిబ్బంది, పార్టీ నాయకులు ఉన్నారు.

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

# బేస్మెంట్ లెవెల్‌లో ఉన్న గృహ నిర్మాణాలను పూర్తి చేయాలి

భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: బేస్మెంట్ లెవెల్ లోనున్న గృహ నిర్మాణాలను పూర్తిస్థాయిలో నిర్మించాలని హౌసింగ్ ప్రాజెక్టు డైరెక్టర్ వై వెంకటేశ్వరరావు అన్నారు.మండల కేంద్రమైన భట్టిప్రోలు లోని పీఎంఏవై-ఎన్టీఆర్ కాలనీ లబ్ధిదారులతో శనివారం అవగాహన సదస్సు నిర్వహించారు. సదస్సులో హౌసింగ్ ప్రాజెక్టు డైరెక్టర్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ డిసెంబర్ లోపు లబ్ధిదారు లందరూ గృహ నిర్మాణాలను పూర్తి చేయాలని ఆయన తెలిపారు ప్రభుత్వం ఎప్పటికప్పుడు లబ్ధిదారులకు నిధులను సమకూరుస్తుందన్నారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా మాట్లాడుతూ గత ప్రభుత్వం లోతట్టు ప్రాంతాలలో భూములను సేకరించిందని అయిన ప్పటికీ గతంలో మౌలిక వసతులు కల్పించక పోవడం లోప భూయిష్టంగా ఉందన్నారు.ప్రస్తుత తెలుగుదేశం





ప్రభుత్వం అన్ని వసతులు కల్పిస్తుం దని ప్రతి ఒక్క లబ్ధిదారులు గృహ నిర్మాణాలను పూర్తి చేసి గృహప్రవేశాలు కూడా చేయాలని ఆయన కోరారు. సమావేశంలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి సీతారామయ్య పలువురు హౌసింగ్ ఏఈలు ప్రసంగించారు.పలువురు లబ్ధిదారులు అడిగిన ప్రశ్నలకు అధికారులు వివరణ ఇచ్చారు. గ్రామ సర్పంచ్ ధారా రవికిరణ్మయి మాట్లాడుతూ గ్రామ పంచాయితీ ఆధ్వర్యంలో తాగునీరు, విద్యుద్దీకరణ తదితర పనులు కొనసాగుతా యన్నారు. ఈ కార్యక్రమంలో వెల్లటూరు సాగునీటి సంఘం వైస్ చైర్మన్ డొక్కు శ్రీనివాసరావు,5 మండలాల ఏఈలు ఎం అఖిల్ మనోహర్ (అమృత లూరు),రావూరి సౌమ్య రేవతి (భట్టిప్రోలు),జి సాంబయ్య(కొల్లూరు), కె శ్రీనివాస రావు(టి చుం డూరు),సిహెచ్ సునీల్ పూర్ణచంద్ (వేమూరు), డొక్కు శ్రీనివాసరావు,ఆదిన బసవపున్నయ్య,కొలుసు పోతురాజు పలువురు లబ్ధిదారులు,మహిళలు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యం: శివప్రసాద్



చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: వైసీపీ ప్రభుత్వంలో అభివృద్ధికి నోచుకోని గ్రామాలను అభివృద్ధి చేయటమే కూటమి ప్రభుత్వా లక్ష్యం అని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రివర్యులు అనగాని సత్యప్రసాద్ సోదరులు అనగాని శివప్రసాద్ అన్నారు. మండలం లోని అరుంబాక పంచాయతీ యెమినే నివారిపాలెం గ్రామంలో 50లక్షల నిధులతో సిసి రోడ్ల నిర్మాణ పనులకు అనగాని శివప్రసాద్ శనివారం భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధికి నోచుకోని గ్రామాలను అభివృద్ధి పరిచేందుకు మంత్రి అనగాని సత్యప్రసాద్ వేల కోట్ల రూపాయలు గ్రాంట్ తీసుకొచ్చి నియోజకవర్గాన్ని అభివృద్ధి పరిచే ధ్యేయంగా పనిచేస్తున్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి జనసేన బిజెపి నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రూ.45 లక్షల వ్యయంతో తాగునీటి పథకం



నగరం, మేజర్‌న్యూస్: ప్రజల దాహార్తిని తీర్చేందుకు జలజీవన్ రక్షిత మంచినీటి పథకం ద్వారా మారుమూల గ్రామాలకు సహితం తాగునీటిని సరఫరా చేసేందుకు శ్రద్ధవహిస్తున్నామని మంత్రి అనగాని సత్యప్రసాద్ సోదరుడు అనగాని శివప్రసాద్ అన్నారు. శనివారం మండల పరిధిలోని ఏలేటిపాలెం శివారు వెలమవారిపాలెంలో రాష్ట్ర మంత్రి అనగాని సత్యప్రసాద్ చొరవ తో రూ.45 లక్షల నిధులతో చేపట్టిన జలజీవన్ మిషన్ పనులకు ఆయన భూమి పూజ చేశారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జాఫర్, మాజీ ఎంపీపీ విచారపు వీరయ్య, మాజీ జడ్పీటీసీ సభ్యుడు మేకా శివరామకృష్ణ, టీడీపీ మండల అధ్యక్షులు చింతల సుబ్బారావు, నగరం పిఏసీఎస్ మాజీ అధ్యక్షులు బోయిన రాఘవరావు, నాయకులు నన్నా జయరావు, కొలసాని రాము పాల్గొన్నారు.

## నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు



నగరం, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన నగరంలో మండల వ్యవసాయాధికారి వి. రమేష్‌బాబు తన సిబ్బందితో విత్తనాల దుకాణాలను శనివారం తనిఖీ చేశారు. విత్తనాల నాణ్యత పరీక్షించేందుకు నమూనాలు సేకరించి విత్తన పరీక్ష కేంద్రాలకు పంపామన్నారు. రైతులకు మండలంలోని ఆయా విత్తన దుకాణాల డీలర్లు నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు గైకొంటామని హెచ్చరించారు. లైసెన్సు ఉన్న దుకాణాల్లో మాత్రమే విత్తనాలు కొనుగోలు చేసి బిల్లులు భద్రపర్చుకోవాలని రమేష్‌బాబు సూచించారు. అనంతరం దుకాణంలో ఉన్న విత్తనాలు, స్టాక్ రిజిష్టరు, బిల్ బుక్‌లు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాధికారి కె. నాగశ్రీనివాసరావు పాల్గొన్నారు.

## పంట కాలువకు మరమ్మతులు



వేమూరు(భట్టిప్రోలు)మేజర్ న్యూస్: వేమూరు నియోజ కవర్గం లోని 285 మూల్పూరు మరియు పెరవలిపాలెం నీటి సంఘాల పరిధిలో శనివారం సాగునీటి కాలువల మరుమత్తు పనులుప్రారంబమయ్యాయి.సాగు నీటి సంఘా ల అధ్యక్షులు చవ్వాకుల లీలాకృష్ణ మూర్తి పనులను పర్యవేక్షిస్తుపలు సూచనలు చేసారు.ఈ యన వెంట నీటి సంఘాల సభ్యులు జవ్వాజి శ్రీనివాసరావు,స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ చైర్మన్ పులివర్తి చిరంజీవి మరియు రైతులు పాల్గొన్నారు.

## ఓటర్లకు పోలింగ్ కేంద్రాలు అందుబాటులో ఉండాలి



అద్దంకి, మేజర్‌న్యూస్:ఓటర్లకు పోలింగ్ కేంద్రాలు అందుబాటులో ఉండాలని అందుబాటులో పోలింగ్ కేంద్రాలుండాలని, నియోజకవర్గ ఎలక్ట్రోరల్ రిటర్నింగ్ అధికారి సీహెచ్ విజయజ్యోతికుమారి అన్నా రు. పోలింగ్ కేంద్రాల పరిశీలనలో భాగంగా అద్దంకి పట్టణం మరియు మండలంలో ధర్మవరం, శంఖవరప్పాడు, తిమ్మాయపాలెం పోలింగ్ కేంద్రాలను ఆమె తనిఖీ చేశారు. ఎన్నికల సంఘం నిబధన మేరకు 1200 ఓట్లు కంటే అదనంగా గల ఓట్లను మరో పోలింగ్ కేంద్రంలోకి సర్దుబాటు చేయడమా లేదా కొత్త పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేయడమా అనే నిబంధన మేరకు పరిశీలన చేశారు. అద్దంకి పురపాలక సంఘం పరిధి లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, బాలురు ఉన్నత పాఠశాల, మూడు గ్రామాల్లోని 1200 ఓట్లపైబడిన పోలింగ్ కేంద్రాలు పరిశీలించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ అద్దంకి నియోజకవర్గంలో 1200 ఓట్లు దాటిన కేంద్రాలు 25 వరకు ఉన్నాయని, మిగులు ఓట్లను కేంద్రంలోకి తర్జుమా చేయడమా, అవసరమైతే మరో పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేయడమా అన్న విషయాన్ని ఎన్నికల సంఘానికి నివేదించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దార్ జీ శ్రీచరణ్, ఎన్నికల ఉపతహసీల్దార్ సుబ్రహ్మణ్యం, ఆర్ ఐ రామారావు (శంకర్), పురపాలక పట్టణ ప్రణాళికాధికారి లక్ష్మి ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## మండల సమాఖ్య సమావేశం



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: భట్టిపోలు మండల ప్రజా పరిషత్ సమావేశ హాలు నందు శనివారం మండల సమాఖ్య కార్యదర్శి కట్ట. జ్యోతి అధ్యక్షతన మండల సమాఖ్య, వి ఓఏ ల సమీక్ష సమావేశం నిర్వహించబడింది.ఈ సమవేశంలో బాపట్ల జిల్లా డీపీఎం యూ నుండి విచ్చేసిన సుబ్బారావు మాట్లాడుతు చిన్న సంఘాలు,గ్రామ సంఘాల, మండల సమాఖ్య సమవేశాలు క్రమం తప్పకుండా నిర్వహించి నూరు శాతం హాజరు ఉండేలా చూడాలన్నారు.జీవనోపాధుల డి.పి.ఎం.రవీంద్ర మాట్లాడుతూ కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలు ప్రజలకు అందేలా చూడాలన్నారు.గడ్డి పెంపకం,కోళ్ళ పెంపకం చేయాలన్నారు.బ్యాంక్ లింకె జి డి.పి.ఎం. అనంత లక్ష్మి బ్యాక్ లింకేటి సరించి, సంఘంలో ఉన్న పొదుపు నుండి అప్పులు మరియు స్త్రీనిధి, ఉన్నతి మరియు అన్ని రకాల ఋణా లు నూతనంగా అమలు జరుగుతున్న ఎం.సి.పి. బయెమెట్రిక్ విధానం ద్వారా మాత్రమే ఇవ్వాలని తెలియచేశారు. ఏ. జి.ఎం.సంతోష్ మాట్లాడుతూ భట్టిప్రోలు మండలానికి ఈ సం.నకు రూ 11 కోట్ల లోన్స్ పెట్టుకోవడానికి ఉందని,గతంలో లోన్స్ తీసుకొని బకాయిలు ఉన్నవారు త్వరగా చెల్లించాలని తెలిపపారు. ఏపీఎం గుడిమెట్ల శ్రీమన్నారాయణ మాట్లాడుతూ భట్టిప్రోలు మండలానికి సోలార్ నిమిత్తం 1500 మంది బిసి,ఓసి,లబ్ధిదారులను గుర్తించి 500 మంది కి పాడి పశువులు,500 మందికి గడ్డి పెంపకం 500 మంది రైతులకు కోళ్ల పెంపకం చేసేలా కార్యాచరణ చేయాలని తెలియజేశారు.కార్యక్రమంలో కె రజనీకు మారి,అకౌంటెంట్ బి శిరీష, వివో ప్రతినిధులు, వివోఏలు, శ్రీనిధి మేనేజర్ పిఅశోక్ పాల్గొన్నారు.

## పశుపోషకులకు అండగా పశువర్ధక శాఖ



పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: మండలంలోని మంతెన వారి పాలెం గ్రామంలో శనివారం పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో గొర్రెలు, మేకలకు నట్టల నివారణ మందు, దాణా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ టీడీపీ నాయకులు లక్కంరాజు వెంకట పతి రాజు ముఖ్య అతిధిగా హాజరు అయ్యారు. రాష్ట్ర ప్రభుత్వం సంవత్సరంలో నాలుగు సార్లు జీవాలకు నట్టల నివారణ కు శ్రీకారం చుట్టింది అన్నారు. ఈ మందు వల్ల జీవాలలో పెరుగుదల బాగుంటుంది అని, పునరుత్పత్తి సమస్యలను తగ్గించ వచ్చు అన్నారు. పాడి రైతులకు దానా50 శాతం సబ్సిడీ తో కేవలం రూ.555 లకు మాత్రమే అందించటం ఒక శుభ పరిణామం అన్నారు. ఈ కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ కాటూరి తిరుమల తేజ,సిబ్బంది పాల్గొన్నారు.



## పేదలను ఆదుకుంటున్న గ్లోరీ ఆఫ్ గుడ్ హోప్ ట్రస్ట్

రేపల్లె, మేజర్‌న్యూస్: పేదలకు సేవ చేయడంలో ఎంతో ఆనందం ఉంటుందని గ్లోరీ ఆఫ్ గుడ్ హోప్ ట్రస్ట్ వ్యవస్థాపకులు ప్రముఖ సీనియర్ న్యాయవాది దాసరి దేవదానం అన్నారు. శనివారం ప్రజ్ఞం శివారు లక్ష్మీపురంలోని యానాది కాలనీ కుటుంబాలకు సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆ సంస్థ వ్యవస్థాపకులు దేవదానం మాట్లాడుతూ షెడ్యూల్ ట్రైబ్స్ కుటుంబాలు ఇంకా పేదరికంలోనే మగ్గుతున్నాయని, స్వచ్ఛంద సంస్థలు, ప్రభుత్వాలు వారిని ఆదుకోవాలని కోరారు. కాలనీలో బడికి దూరంగా ఉన్న పిల్లలకు, వారి తల్లిదండ్రులకు విద్య కలుగు ప్రయోజనాలపై అవగాహన సదస్సు నిర్వహిం చారు. పిల్లలు ఎవరు బడికి వెళ్లకుండా ఉండకూడదని, ప్రభుత్వం వివిధ పథకాల ద్వారా విద్యార్థులను ప్రోత్సహిస్తు ఒదన్నారు. కాలనీలో ఉన్న 70 కుటుంబాలకు ఉచితంగా దుప్పట్లను పంపిణీ చేశారు. కాలనీలోని 30 మంది విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, జామెంట్రీ బాక్సులు, పుస్తకాలు పెన్నులు ప్రోత్సాహకాలను అందజేశారు. కార్యక్రమ ంలో సంస్థ సెక్రటరీ వేముల ప్రసాద్, స్వచ్ఛంద కార్యకర్తలు పాల్గొన్నారు.

## విధులలో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు



కొల్లూరు, మేజర్‌న్యూస్: అంగన్వాడీ కేంద్రాల నిర్వహణలో అంగన్వాడీ కార్యకర్తలు అలసత్వం వహిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని కొల్లూరు సెక్టార్ ఐసిడియస్ సూపర్వైజర్ రజని అన్నారు.శనివారం ఎస్సీ కమ్యూనిటీ హాలులో కొల్లూరు,అనంతవరం సెక్టార్ల కార్యకర్తల సమావేశం జరిగింది. సూపర్వైజర్ రజని మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్ర నిర్వహణలో ఎటువంటి లోపాలు లేకుండా సక్రమంగా నిర్వహించాలన్నారు.కేంద్రాలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. పిల్లల పరిశుభ్రతను పాటించాలన్నారు. గర్భవతులకు,బాలింతలకు సకాలంలో పౌష్టికాహార పదార్థాలను పంపిణీ చేయాలన్నారు. కేంద్ర రికార్డులను ఎప్పటి కప్పుడు పూర్తి చేయాలన్నారు. అంగన్వాడీ కేంద్రాల వివ రాలను ఇతర విషయాలను యాప్ లో నమోదు చేయాలన్నారు. సమావేశంలో బిపిసి యోగా లక్ష్మి,అంగన్వాడీ కార్యకర్తలు పద్మ,ఆదిలక్ష్మి,నీరజ,వింద్యా రాణి, నగరాజ కుమారి,రాజ్యలక్ష్మి,అపర్ణ,కాశీ విశాలాక్షి పాల్గొన్నారు.

PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

సూర్య
www.suryaa.com

ఆదివారం 29 జూన్ 2025



# జీవనశైలిని మార్చుకోవాలి






బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: జీవనశైలిని మార్చుకోవడం ద్వారానే వ్యాధులకు దూరంగా ఉండవచ్చు కానీ అన్నారు ప్రముఖ హృద్రోగ వైద్యులు జంధ్యాల రవిశంకర్. స్థానిక పిఎస్కే నర్సింగ్ కళాశాలలో బాపట్ల ఫోరం ఫర్ బెటర్ ఆధ్వర్యంలో ఆరోగ్య అవగాహన కార్యక్రమం ఆర్ట్స్ %ఽ% సైన్స్ కళాశాల విశ్రాంతి ప్రిన్సిపల్ డబ్ల్యు ఏ జి కె మూర్తి అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన అమెరికా వైద్యులు డాక్టర్ రవిశంకర్ జంధ్యాల మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా అన్ని దేశాల్లో కంటే మనదేశంలోనే మధుమేహం హృద్రోగంలతో బాధపడుతున్న వారు అధికంగా ఉన్నారని చెప్పారు. 20 % మంది ప్రజలు మధుమేహంతో బాధపడుతున్నారని జీవనశైలిని మార్చుకోవడం ద్వారానే ఈ వ్యాధులకు దూరంగా ఉండవచ్చునని తగినంత వ్యాయామం నిద్ర మితాహారం మానసిక ప్రశాంతతలతో కూడిన జీవనమే మెరుగైన ఆరోగ్యాన్ని అందిస్తుందని వివరించారు. మనసు శరీరం పూర్తి సమన్వయంతో ఉంటేనే సమగ్రమైన ఆరోగ్యం లభిస్తుంది అని తెలియజేశారు. విశిష్ట అతిథిగా విచ్చేసిన విజయవాడ పూర్వపు మేయర్ జంధ్యాల శంకర్, ఫోరం ఫర్ బెటర్ కార్యదర్శి డాక్టర్ పిసి సాయిబాబు, నర్సింగ్ కళాశాల కరస్పాండెంట్ పేర్లీ సునీల్ కుమార్ ప్రసంగించారు. మనం అప్పారావు, మత్తుల నరసింహారావు, బాజీ, పంగులూరి హరిప్రసాద్, కరణం రవీంద్ర, వంకాయలపాటి హరిబాబు, కేశవులు, తోట రామాంజనేయులు, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. అవగాహన కార్యక్రమం ముగిసిన అనంతరం విజయవాడ కార్పొరేషన్ పూర్వపు మేయర్ జంధ్యాల శంకర్ , డాక్టర్ జంధ్యాల రవిశంకర్ లను కళాశాల యాజమాన్యం ఫోర్ అండ్ ఫర్ బెటర్ ఘనంగా సత్కరించారు.

## కనీస వేతనం అందించేందుకే ఉపాధిహామీ: ఎంపిడివో



అద్దంకి, మేజర్‌న్యూస్: గ్రామాలలో వలసలు నివారించేందుకు, నిరుపేదలకు కనీస వేతనం అందించేందుకు ప్రవేశ పెట్టిందే 'ఉపాధిహామీ పథకం' అని ఎంపీడీవో బి సింగయ్య అన్నారు. మండలం లోని వేలమూరిపాడు ఎస్సీ కాలనీ వాసులతో శనివారం ఉదయం ఆయన మాట్లాడారు. మొత్తం 200 మంది కూలీలు పేర్లు నమోదు చేసుకోగా కేవలం 90 మంది మాత్రమే హాజరు కావటం పట్ల ఆయన ప్రశ్నించారు. కొంతమంది మహిళలు మాట్లాడుతూ ఉదయం సమయంలో పిల్లలను పాఠశాలలకు పంపాల్సి వస్తున్నందున సమయంలో మార్పులు చేయాలని కోరారు. అలాగే కాలువల్లో ఉపాధి పనులు జరిగే సమయంలో చెత్త,చిల్లచెట్లు తొలగింపుకు ఎలాంటి కూలీ డబ్బులు ఇవ్వడం లేదని తద్వారా సరైన కూలీ రావడంలేదని స్థానికులు అధికారుల ఎదుట వాపోయారు. ఆమేరకు ఎంపీడీవో మాట్లాడుతూ కూలీలకు చెట్ల తొలగింపు, మట్టి పని వేరువేరుగా చేయించాలని, అన్ని రకాల వసతులు కల్పించాలని, కనీస వేతనం రూ.300లు అందేలా చూడాలని క్షేత్ర సహాయకులు యోహానుకు సూచించారు.

## విజయవంతంగా ఎపిటిఎఫ్ సభ్యత్వ నమోదు



సిఎస్ పురం,మేజర్‌న్యూస్: మండలంలో ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్(ఎపిటిఎఫ్)సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవం తంగా నిర్వహించినట్లు ఎపిటిఎఫ్ మండలశాఖ అధ్యక్ష, కార్యదర్శులు తోటశ్రీనివాసులు,జె.యస్.ఆనంద్ బాబు,జిల్లాకార్య దర్శి షేక్ నాయబ్ రసూల్ తెలిపారు. శనివారం మండలంలోని పెదరాజుపాలెం ప్రాథమిక పాఠశాలలో ఎపిటిఎఫ్ సభ్యత్వనమోదు నిర్వహించారు. ఈసందర్భంగా ఎపిటిఎఫ్ నాయకులు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటం చేస్తున్న ఉపాధ్యాయ సంఘం ఎపిటిఎఫ్ మీద నమ్మకంతో మండలంలోని అన్ని పాఠశాలల్లో ఉపాధ్యాయులు సభ్యత్వాలు తీసుకున్నట్లు ఎపిటిఎఫ్ సంఘాన్ని అభివృద్ధి చేయడం,విద్యారంగ పరిరక్షణ ప్రధానలక్ష్యమని సభ్యత్వాన్ని తీసుకున్న ఉపాధ్యాయుల ందరికి ఎపిటిఎఫ్ తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలువుతున్నట్లు అన్నారు. ఈసందర్భంగా పలువురు ఉపాధ్యాయులు ఎపిటిఎఫ్ పట్ల నమ్మకాన్ని వ్యక్తంచేయడం ఉపాధ్యాయసంఘ ఐక్యతకు నిదర్శనమని పలువురు అన్నారు. ఈకార్యక్రమంలో తోటశ్రీనివా సులు,జె.యస్.ఆనందబాబు,షేక్ నాయబ్ రసూల్,కె.రామసు బ్బారావు,శివప్రసాద్,జి.రామకృష్ణ, చంద్రశేఖర్, జి.పుల్లయ్య, మధుబాబు,బత్తుల రవీంద్ర,ఏ.సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన కాలనిలో పాత, కొత్త దుస్తులు పంపిణీ



కనిగిరి, మేజర్‌న్యూస్: మన అలమారాలో పాతవి – వారి జీవితంలో విలువైనవి అని కనిగిరి డిపో మేనేజర్ మహమ్మద్ సయనా బేగం అన్నారు. శనివారం మహమ్మద్ సయనా బేగం సహకారంతో కనిగిరి పురపాలక సంఘం పరిధిలోని కాశిరెడ్డి గిరిజన కాలనిలో పాత, కొత్త దుస్తులు పంపిణి చేశారు. పాత బట్టలు దానం చేయడం వలన పేదవారు, అవసరమైన వారికి సహాయం చేసినట్లవుతుందని అన్నారు. పేదవారికి బట్టల కొనుగోలు భారం తగ్గుతుందని దానం చేయడం వలన మనకు తృప్తి లభిస్తుందని అన్నారు. దుస్తులు అందించిన డిపో మేనేజర్ మహమ్మద్ సయనా బేగం దంపతులకు గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ రమేష్ బాబు తో పాటు కాలనీ వాసులు ధన్యవాదములు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాత దుస్తులు పంపిణీ కార్యక్రమం ద్వారా సున్నితంగా ఉపయోగించిన దుస్తులను సేకరించి, అవసరమైన వ్యక్తులకు గుడ్ హెల్ప్ ఫౌండేషన్ ద్వారా పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అందరూ భాగస్వాములు కావాలని 9492413842 నెంబర్‌కు తెలియపరిస్తే వెంటనే పాత కొత్త దుస్తులను సేకరించి అవసరమైన పేదలకు పంపిణి చేస్తామన్నారు. ఈ కార్యక్రమం లో గుడ్ హెల్ప్ ప్రతినిధులు కుందుర్తి వెంకట్రావు పాల్గొన్నారు.

## దేశాయిపేట గ్రామపంచాయతీ సందర్శన



వేటపాలెం, మేజర్‌న్యూస్: మండల పంచాయతీ నందు శనివారం పరిశీలించుటకై రావడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన ఆదేశాల మేరకు అన్ని గ్రామాల్లో స్వర్ణాంధ్ర స్వచ్ఛంద కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుంది. అందులో భాగంగా 250 గ్రామాలను, పంచాయతీల పారిశుద్ధ్య విధానాలపై శ్రద్ధ వహించి ప్రతి గ్రామ పంచాయతీ నందు వీధుల పరిశుభ్రతతో పాటు సత్త సేకరణ తప్పనిసరిగా జరపాలని విధిగా ప్రజలకు తడి చెత్త పొడి చెత్త వేరు చేసి ఉంచేలా అవగాహన కల్పించాలని, పారిశుద్ధ్య కార్మికులు వాటిని సేకరించి షెడ్డుకు చేర్చడం రీసైకిల్ చేయడం వర్మీ చేయడం, ప్లాస్టిక్ కవర్లు, వాటర్ బాటిల్స్ లేకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ విధంగా అన్ని గ్రామ పంచాయతీలలో కూడా ఉదయం 7 గంటల నుండి పంచాయతీ కార్యదర్శుల సహకారంతో శానిటైజ్ వర్కర్స్ డోర్ డెలివరీ ద్వారా చెత్త సేకరణ చేయాలని, అలాగే మండల స్థాయిలో కూడా ఎంపీడీవో, డిప్యూటీ ఎంపీడీవో, డిపిఓ మొదలగువారు తప్పని సరిగా ఏడు గంటలకి ఫీల్డ్ లో ఉండి వీడియోలు ఫోటోలు తీసి మా పరిశీలనకు పంపాలని అన్నారు. ఈరోజు దేశాయిపేట పంచాయతీలో కొన్ని ఇళ్ళను పరిశీలించడం జరిగిందని, సకాలంలో చెత్త సేకరిస్తున్నట్టుగా ప్రజలు వివరించినట్లు, ఇక్కడి చెత్త డబ్బు చేస్తున్న షెడ్డు పరిశీలించడం జరిగిందని అయితే కొంతమేర ఇది అభివృద్ధి జరగాల్సి ఉందని, ట్యాంక్ క్లీనింగ్ జరిగినట్లు తెలిపారు. ఇలానే ప్రతిరోజు క్లోరినేషన్, వాటర్ టెస్టింగ్ జరగాలని జరగాలని సూచించినట్లు తెలిపారు. చివరగా ప్లాస్టిక్ నివారణ గురించి గ్రామసభల ద్వారా ప్రజల్లో అవగాహన కల్పించాలని గ్రామపంచాయతీ కార్యదర్శులు సూచించినట్లు తెలిపారు.

## నెమలయ్యను పరామర్శించిన పాపారావు



దర్శి, మేజర్‌న్యూస్: పల్నాడు జిల్లా వినుకొండలో కురిచేడు మండలం టిడిపి అధ్యక్షులు పిడతల నమాల యకు చెందిన ప్లాస్టిక్ గోడౌన్ అగ్నికి అహుతి అయ్యింది. నెమలయ్య ప్లాస్టిక్ ఫ్యాక్టరీ వినుకొండలో అగ్ని ప్రమాదం జరిగి పూర్తిగా కాలిపోగా ఆయనను మాజీ ఎమ్మెల్యే నారపు శెట్టి పాపారావు పరామర్శించారు. ప్రమాదానికి గల కారణాలను నెమలయ్యను మాజీ ఎమ్మెల్యే పాపారావు అడిగి తెలుసుకున్నారు. మాజీ ఎమ్మెల్యే వెంట టిడిపి నాయకులు యాదగిరి వాసు, సంఘ తిరుపతిరావు, బద్రి, కాట్రాజు నాగరాజు, బొల్లాపల్లి ఆదినారాయణ, నాయకులు పాల్గొన్నారు.

## నట్టల నివారణ మందు పంపిణీ



కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం మండలం ఏట్రవారిపాలెం గ్రామంలో మండల పశు వైద్యశాఖ ఆధ్వర్యంలో పశువైద్య శిబరం నిర్వహించారు. ఈ శిబిరంలో 100 గొర్రెలు మేకలకు నట్టల నివారణ మందును వేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చీరాల వెంకటలక్ష్మీ , టిడిపి యూనిట్ ఇంచార్జ్ చీరాల శ్రీనివాస్ రెడ్డి,గ్రామ పశు వైద్యాధికారి షేక్ అబ్దుల్ రహీమ్ తదితరులు పాల్గొన్నారు.

## బంగారు బాల్యంపై సమీక్ష

పామూరు, మేజర్‌న్యూస్: బంగారు బాల్యం అమలుపై పామూరు మండల పరిషత్ కార్యాలయంలో శనివారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఎంపీడీవో ఎల్.బ్రహ్మయ్య అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సచివాలయాల పరిధిలో పనిచేస్తున్న మహిళా పోలీసులు, స్వయంకృషి సేవా సంస్థ నాయకుడు షేక్ నాయబ్ రసూల్ పాల్గొన్నారు. బాలికల రక్షణ, అవగాహన పెంపొందించడంలో మహిళా పోలీసుల కృషి అభినందనీయమని ఎంపీడీవో పేర్కొన్నారు. కుటుంబాలకు పూర్తి సమాచారం చేరేందుకు ప్రతి ఒక్కరూ సమిష్టిగా పని చేయాలన్నారు.



## పామూరులో తహసీల్దార్ తనిఖీలు





పామూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని ప్రజల అవసరాలకోసం నిత్యం పనిచేసే ప్రధాన సదుపాయాలపై తహసీల్దార్ ఆర్.వాసుదేవరావు శనివారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. చౌక ధరల దుకాణాల వద్ద రేషన్ సరఫరా, లబ్ధిదారులకు సరైన విధంగా పంపిణీ జరుగుతున్న విషయాన్ని పరిశీలించిన తహసీల్దార్, బోర్డు పెట్టడం, డేంజర్ సిగ్నల్స్ సూచనల అమలు వంటి అంశాలపై డీలర్లకు సూచనలు చేశారు. అనంతరం ఆరో ప్లాంట్ వద్ద నీటి శుద్ధి విధానం, సరఫరా సమయంలో పాటించాల్సిన హైజీనిక్ నియమాలను పరిశీలించి, రికార్డులను పరిశీలించారు. పెట్రోల్ బంక్ వద్ద లీటర్‌కి సరైన కొలత, మోటారు నూనె అమ్మకాలు, ధరల ప్రదర్శన పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని నిర్వాహకులకు ఆదేశించారు. ప్రజలకు నాణ్యమైన సేవలు అందేలా అన్ని విభాగాలు పనిచేయాలంటూ తహసీల్దార్ వాసుదేవరావు పేర్కొన్నారు.

## గ్రామాలను సందర్శించిన స్వచ్ఛ సర్వేక్షన్ కేంద్ర బృందం



సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని పి.తక్కెళ్ళపాడు, గంగవరం గ్రామాలను శనివారం స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ 2025 కార్యక్రమంలో భాగంగా కేంద్ర బృందం ప్రతినిధులు జి.రవి వర్మ, బి పద్మిని, మధుమిత, జి.సుధీర్‌లు పర్యటించారు. పారిశుద్ధ్యం, మురుగు నీటి నిర్వహణ, తడి చెత్త, పొడి చెత్త సక్రమ నిర్వహణ, కంపోస్ట్ తయారీ, మరుగుదొడ్లు వినియోగంపై ఆయా బృందం గ్రామస్తులను విచారించారు. ప్రార్థన మందిరములు వద్ద పారిశుద్ధ్య పరిస్థితులు గురించి సర్వే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంతనూతలపాడు ఎంపీడీవో డి.సురేష్ బాబు, డిప్యూటీ ఇంచార్జ్ ఎంపీడీవో పి.రవికుమార్, ఆర్డబ్ల్యూఎస్ ఏ.ఈ.ఈ బి.మధుసూదన్ రావు, తక్కెళ్ళపాడు సర్పంచ్ పి.సుజాత, కార్యదర్శి ఈశ్వర్ రెడ్డి, ఎస్‌బిఎం కన్సల్టన్స్ రవీంద్రబాబు, ఖాజావలి, బాల క్రాంతి, డిపి ఆర్‌సి సిబ్బంది జి.సురేష్ బాబు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## ప్రజాదర్బార్‌లో అర్జీలు స్వీకరణ

బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: ప్రజా సమస్యల పరిష్కరించేందుకే ప్రజాదర్బార్ నిర్వహిస్తున్నట్లు బాపట్ల శాసనసభ్యుడు వేగేశన నరేంద్ర వర్మ రాజు అన్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. స్థానిక తెదేపా క్యాంప్ కార్యాలయంలో ప్రజా దర్బార్ నిర్వహించారు. వితంతు పెన్షన్లు, వృద్ధాప్య పెన్షన్లు, ఉపాధి కొరకు యువత ప్రజా దర్బార్ కార్యక్రమంలో పాల్గొని ఎమ్మెల్యేకి వినతి పత్రాలు అందించారు. వాటిని పరిశీలించి సంబంధిత అధికారులకు చరద్వాని ద్వారా పరిష్కరించాలంటూ ఆదేశాలు జారీ చేశారు. ఉపాధి కొరకు ప్రత్యేక ప్రైవేట్ రిక్రూట్మెంట్ డ్రైవ్ నిర్వహిస్తామని హామీ ఇచ్చారు.

## మీడియాపై దాడిని ఖండించిన ఎమ్మెల్యే



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: హైదరాబాద్ లోని మహా న్యూస్ ఛానల్ పై జరిగిన దాడిని బాపట్ల నియోజకవర్గ శాసనసభ్యుడు వేగేశన నరేంద్ర వర్మ రాజు తీవ్రంగా ఖండి స్తున్నట్లు ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజావాణి వినిపించే మీడియాపై దాడి ప్రజాస్వామ్యం పై దాడిగానే పరిగణించాలని అన్నారు. దాడి చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తెలంగాణ ప్రభుత్వాన్ని కోరారు. మీడియాపై దాడులు ఏమాత్రం సహించరానివి, పత్రికా స్వేచ్ఛను మంచివే యాలన్నా ఉద్దేశంతో జర్నలిస్టుపై దాడులు చేయడం అత్యంత దుర్మార్గమైన చర్య అని అన్నారు.

## నాయకత్వ సేవా పురస్కారం అందుకున్న పోశం సుమలత



తాళ్ళురు, మేజర్‌న్యూస్: నేషనల్ లోకల్ గవర్నమెంట్స్ చాంబర్ ఆంధ్రప్రదేశ్ గ్రామ స్వరాజ్య సాధన సమితి వారి ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం ల సందర్భంగా మండలం. లోని బెల్లంకొండ వారి పాలెం పంచాయతీ బెస్ట్ గ్రీన్ విలేజ్ గా నిలిచింది. ప్రజలకు అత్యంత చేరువుగా ఉండే పంచాయతీరాజ్ స్థానిక ప్రజాప్రతినిధుల వ్యవస్థలో ప్రజాప్రతినిధిగా ప్రజారంజక పాలన సాగిస్తున్నందుకు "బి.కె పాలెం" గ్రామ సర్పంచ్ పోశం సుమలత శ్రీకాంత్ రెడ్డి కీ ఉత్తమ స్థానిక నాయకత్వ సేవా అవార్డు ను అందుకున్నారు. ఈ అవార్డును జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సరియా చేతుల మీదగా ఒంగోలులో అందుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా సర్పంచుల సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు వీరభద్రాచారి, పంచాయతీ ఛాంబర్ కన్వీనర్ రాము తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య



కర్లపాలెం, మేజర్‌న్యూస్: ప్రభుత్వ పాఠశాలల్లో ప్రవేటుకు దీటుగా నాణ్యమైన విద్యను అందించడం జరుగుతుందని ఏ ఎం ఓ బి.మోజెస్ అన్నారు. కర్లపాలెం ఎంవిరాజుపాలెం మోడల్ పాఠశాలలో బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ఐ ఈ డి కో ఆర్డినేటర్ పద్మశ్రీ,ఎం ఈ ఓ లు టి.మనోరంజని, ఎన్. విజయశ్రీ,సి ఆర్ ఎం టి లు పాల్గొన్నారు.

# లోక్‌అదాలత్‌లో రాజీపడితే ఇద్దరూ గెలిచినట్లే



రేపల్లె, మేజర్‌న్యూస్: లోక్ అదాలత్ లో రాజీ పడితే కక్షిదారులు ఇద్దరు గెలుస్తారని సివిల్ సీనియర్ డివిజన్ న్యాయమూర్తి మండల న్యాయ సేవాధికారిణి ఎస్.పి.డి వెన్నెల తెలిపారు. శనివారం జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని స్థానిక కోర్టు ప్రాంగణంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో న్యాయమూర్తి మాట్లాడుతూ కోర్టులో దావా వేస్తే తీర్పు నాటికి ఎవరో ఒకరు గెలుస్తారని అదే లోక్ అదాలత్ లోరాజీపడితే కక్షిదారులు ఇద్దరు గెలుస్తారని తెలిపారు. కోర్టులో సివిల్ దావా వేస్తే దావా వేసిన వ్యక్తి ఫలితాన్ని అనుభవి ంచకుండా వారి తరాలవారు అనుభవదారులు అవుతున్నారని అందుకని రాజీపడితే దావా వేసిన వారే అనుభవదారులు అవుతారని తద్వారా వయసు పైబడిన వారికి ఈ లోక్ అదాలత్ ద్వారా ఎంతగానో న్యాయం చేకూరుతుందన్నారు. కేసులు రాజీ పడడం ద్వారా గ్రామాలలో ప్రశాంత వాతావరణ ఏర్పడుతుందన్నారు. పరిష్కరించబడిన కేసులో అప్పీల్ ఉండదన్నారు.రేపల్లె, చోడాయపాలెం, నగరం, నిజాంపట్నం, భట్టిప్రోలు, చెరుకుపల్లి, అడవులధీవి పోలీస్ స్టేషన్ పరిధిలోని సుమారు నాలుగు వందలు కేసులు ఉన్నాయని జూలై 5న జరిగే లోక్ అదాలత్ లో రాజీ మార్గం ద్వారా పరిష్కరించదగిన కేసులు సత్వర పరిష్కారానికి పోలీసుఅధికారులు న్యాయవాదులు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని పనిచేయాలన్నారు. ఈ సందర్భంగా ముఖ్యంగా గ్రామాల్లో కక్షలు వీడి సామరస్యపూర్వక వాతావరణంలో ఉండేలా చూడాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. క్రిమినల్ సివిల్ ఫ్రీ లిటిగేషన్ వంటి కేసులతోపాటు బ్యాంకు లావాదేవీలు భార్యాభర్తల మధ్య వివాదాలు బిఎస్ఎన్ఎల్ ఆయా జాతీయ బ్యాంకులు లలో పెండింగ్లో ఉన్న 400 కేసులకు గాను ఇప్పటివరకు 70 కేసులు రాజీమార్గం ద్వారాపరిష్కారం అయ్యాయని జడ్జి తెలిపారు. రాజీ పడదగిన కేసులను పరిష్కరించే విధంగా అధికారులు చొరవ చూపి సహకరించాలన్నారు. దీని ద్వారా కక్షిదారులకు సమయము వృధా కాకుండా అప్పటికప్పుడే సత్వర న్యాయం నష్టపరిహారం అందజేయబడుతుందని న్యాయమూర్తి తెలిపారు. ఎక్కువ క్రిమినల్ కేసులు రాజీ చేయడం ద్వారా సమాజంలో శాంతి నెలకొంటుందని అన్నారు. ఈ సమావేశంలో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ న్యాయమూర్తి వి దేవి సాయి శ్రావణి, అడిషనల్ జూనియర్ సివిల్ న్యాయమూర్తి గీతా భార్గవి,రేపల్లె బార్ అసోసియేషన్ అధ్యక్షులు గరికపాటి వెంకటగిరిధర్ కార్యదర్శి ఉప్పాల శ్రీనివాసరావు కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అత్యంత వైభవోపేతంగా మండలాభిషేకం





అద్దంకి, మేజర్‌న్యూస్: ప్రసిద్ధి పుణ్యక్షేత్రమైన సింగరకొండ ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానం నందు మహాకుంభాభిషేకం అనంతరం 41వ రోజు సందర్భంగా శనివారం మండలాభిషేకం అత్యంత వైభవంగా నిర్వహించడం జరిగింది. ఉదయం 9 గంటలకు వేదపండితులు అర్చకులు ఋత్విక్కులు ఆలయ అధికారులు ఉభయదాతలు ఆలయ ప్రదక్షిణ చేసి పరివార దేవతలకు ధ్వజస్థంబమునకు నారికేళ ఫలసమర్పణగావించి తదుపరి గణపతి పూజ ఋత్విగ్వరుణ మహాన్యాసం 108 కలశములతో శ్రీ ప్రసన్నాంజనేయస్వామివారికి ఏకరుద్ర మన్యుసూక్త వారాభిషేకం మన్యుసూక్త హోమం పూర్ణాహుతి నిర్వహించారు. ధ్వజపీఠమునకు సంప్రోక్షణ స్వామివారికి విశేషంగా నాగవల్లీ దళార్చన పంచ హారతులు మహామంత్ర పుష్పము అనంతరం ఉభయదాతలకు, భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేసి వేదపండితులు అర్చకులు ఆశీర్వచనములు అందచేసారు. శనివారము కావడంతో భక్తులు విశేషంగా విచ్చేసి స్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు సిబ్బంది భక్తులకు ఏవిధమైన ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకున్నారు.

# వైభవంగా సాయిబాబా మందిర వార్షికోత్సవం





ముండ్లమూరు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన ముండ్లమూరులోని శ్రీ శిరిడి సాయిబాబా మందిరం 18వ వార్షికోత్సవం శనివారం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఆలయ కమిటీ నిర్వాహకులు శ్రీ షిరిడి సాయిబాబాకు పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించారు. అనంతరం శ్రీ విఘ్నేశ్వరునికి, దత్తాత్రేయ స్వామికి, శ్రీ శిరిడి సాయిబాబాకు అష్టోత్తరాలతో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. శ్రీ ఆంజనేయ స్వామి, శ్రీ వేణుగోపాల స్వామికి పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ నిర్వాహకులు దొడ్డాల వెంకటరావు, అరుణ దంపతులు, కొణతం శ్రీరాములు బాబా వారి పంచామృత సేవలో, పూజా కార్యక్రమాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండలంలోని ముండ్లమూరు, వేంపాడు, పసుపుగల్లు, చంద్రగిరి, పోలవరం, పెద్దరావిపాడు, తమ్మలూరు, శంకరాపురం, నాయుడుపాలెం తదితర గ్రామాల నుండి భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి బాబా వారికి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న భక్తుల గోత్రనామాలతో పూజారి హనుమంతరావు పంతులు పూజలు చేసి ఆశీర్వదించి తీర్థప్రసాదాలు అందజేశారు. వార్షికోత్సవంలో పాల్గొన్న భక్తులకు ఆలయ కమిటీ నిర్వాహకులు అన్నసంతర్పణ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బేతపూడి బ్రహ్మేశ్వరరావు, ఆదిలక్ష్మి దంపతులు, బేతపూడి రామారావు, మల్లేశ్వరి దంపతులు, బొల్లిపల్లి హనుమంతరావు, మేదరమెట్ల వెంకటేశ్వర్లు, రాజ్యలక్ష్మి దంపతులు పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.




## అలసత్వం వీడి మెరుగైన సేవలందించాలి: ఎమ్మెల్యే

బాపట్ల టౌన్, మేజర్ న్యూస్: పట్టణంలోనే స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మెప్మా ఆర్పీ లకు ట్యాబ్ లను పంపిణీ చేసే కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే, మాట్లాడుతూ మహిళలను అన్నిరంగాలలో అభివృద్ధి పథంలో నడిపించడానికి చంద్ర బాబు నాయుడు హర్నిషలు కృషి చేస్తున్నారు అన్నారు. మహిళలు అన్ని విధాల ఆర్థికంగా ఎదగాలని ఉద్దేశంతో డ్వాక్రా సంఘాలను ఏర్పాటు చేసి, ఇటువంటి షూరిటీ లేకుండా డ్వాక్రా సంఘాల మహిళలకు బ్యాంకుల ద్వారా రుణాలను మంజూరు చేయించిన ఘనత చంద్రబాబు నాయుడుకే దక్కుతుందన్నారు. మెప్మా లో పనిచేస్తున్న ఆర్పీ లకు ఉద్యోగరీత్యా పనిలో మరింత పారదర్శకత కోసం ట్యాబ్ లను ప్రభుత్వం అందించింది అన్నారు. మెప్మా ఉద్యోగులు పనిలో ఎక్కడ అలసత్వం వహించకుండా ప్రజలకు మెరుగైన సేవలందించాలన్నారు. అనంతరం ఎమ్మెల్యే మెప్మా పీడీ లు ఆర్పీలకు ట్యాబ్లను అందించారు. కార్యక్రమంలో మెప్మా సీఈఓ సుబ్రహ్మణ్యం, సిబ్బంది, తెదేపా పట్టణ అధ్యక్షుడు గొలపల శ్రీనివాసరావు, శీలం శ్రీనివాసరావు, కారుమూరి ఆంజినేష్ తదితరులు పాల్గొన్నారు.

## శీలక్ష్మీ నరసింహస్వామి పల్లకీ సేవ



కనిగిరి, మేజర్‌న్యూస్: పట్టణంలోని కేటీఆర్ టెక్నో స్కూల్ ప్రాంగణంలో వేంచేసియున్న శ్రీలక్ష్మీ నరసింహస్వామి దేవాలయంలో శనివారం శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారికి పల్లకి ఉత్సవం సేవాకార్యక్రమం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో భక్తులకు గువ్వల మల్లికార్జున ధర్మపత్ని మహేశ్వరిలు అల్పాహారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం కమిటీ అధ్యక్షులు కుందురు తిరుపతి రెడ్డి,కార్యదర్శి కొప్పరపు సత్యాలు, కోశాధికారి ఉప్పాల నరశింహారావు, సభ్యులు సింగరాజు మాలకొండేశ్వరరావు, ఉప్పాల సుబ్బారావు, మహేష్, కంబాలదిన్నె శ్రీనివాసులు, బచ్చులి భాస్కర్, మునగా మాలకొండయ్య, వాగిచెర్ల కోటేశ్వరరావు, వోలేటి చిన్న, నారపుశెట్టి లక్ష్మీ నరసయ్యలు, భక్తులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో పార్టీ బలోపేతనికి కృషి చేయాలి: ఎమ్మెల్యే మాలకొండయ్య



చీరాల రూరల్, మేజర్‌న్యూస్: చీరాల నియోజకవర్గంలో గ్రామస్థాయిలో టిడిపి బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎమ్మెల్యే మాలకొండయ్య అన్నా రు. శనివారం టిడిపి కార్యాలయం వద్ద నిర్వహించిన గ్రామస్థాయి క్లస్టర్ సమావేశంలో కార్యకర్తలతో ఎమ్మెల్యే పలు అంశాలపై చర్చించారు. ప్రభుత్వం ఇచ్చి పడుతున్న అనేక పథకాలతో పాటు ఎన్నికల ముందు ప్రజలకు టిడిపి పార్టీ ఇచ్చిన భరోసాను గుర్తు చేయాలన్నారు. నమ్ముకున్న ప్రతి కార్యకర్తకు పార్టీ అండగా ఉంటుందని చెప్పారు. ఏఎంసీ చైర్మన్ కౌతవరపు జనార్ధన్ రావు, పొగడదండ రవికుమార్, పల్లప్రోలు శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# హెచ్‌ఎం శ్రీదేవి సేవలు మరువలేనివి



## బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు ఘన వీడ్కోలు

కొత్తపట్నం, మేజర్‌న్యూస్: ప్రభుత్వ ఉపాధ్యాయులకు బదిలీలు సర్వసాధారణమని అయితే ఏ స్కూల్లో పనిచేసేటప్పుడు వృత్తికి ఆ స్కూలు విద్యార్థులకు తగిన న్యాయం చేయాలని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.శ్రీనివాసరావు అన్నారు. శనివారం కొత్తపట్నం హైస్కూల్లో పదోన్నతి, బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులకు వీడ్కోలు సభ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయ విద్యాపరంగా చేసిన సేవలు విద్యార్థుల జీవన నైపుణ్యానికి ఎంతో దోహదపడతాయని ఆయన అన్నారు.రెండు సంవత్సరాలు పాటు ఎఫెసీహెచ్‌ఎంగా బాధ్యతలు నిర్వహించిన ఎం శ్రీదేవి పదోన్నతిపై బేస్తవారిపేట బాలుర ఉన్నత పాఠశాలకు వెళ్లడం జరిగింది. ఇప్పటివరకు పాఠశాల అభివృద్ధిలో చూపిన చొరవ ఎంతో అమోఘమని ఉపాధ్యాయులు నూతన హెచ్‌ఎం శ్రీనివాసరావు కొనియాడారు. ఈ సందర్భంగా ఎం. శ్రీదేవి మాట్లాడుతూ కష్టంగా ఉన్నప్పటికీ ఇష్టంగానే హెచ్‌ఎంగా బాధ్యతలు నిర్వర్తించానని ఆమె తెలిపారు. కొత్తపట్నం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి ఒకేసారి ముగ్గురు ప్రధానోపాధ్యాయులుగా పదోన్నతిపై వెళ్లడం మరో ఇద్దరు ఉపాధ్యాయులు ప్రాథమికోన్నత పాఠశాలకు హెచ్‌ఎంలుగా వెళ్లడం ఇదే ప్రథమం అన్నారు. కొత్తపట్నం నుండి దాదాపు 19 మంది ఉపాధ్యాయులు బదిలీపై వెళ్లారు. అనంతరం హెచ్‌ఎం శ్రీదేవిని ఉపాధ్యాయిని ఉపాధ్యాయులను ఘనంగా శాలువాలతో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల సెక్రెటరీ హరిబాబు, స్కూల్ ఫస్ట్ అసిస్టెంట్ డి. సాయి కిషోర్, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## పి.వి.నరసింహారావుకి నరసం ఘననివాళి




ఒంగోలు, మేజర్‌న్యూస్: దివంగత ప్రధానమంత్రి సాహితీవేత్త గొప్పతత్వ వేత్తఅయిన పివి నరసింహారావుకి ఆంధ్రప్రదేశ్ మహిళా భ్యుదయ సమితి కార్యాలయంలో నరసం ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. దేశాన్ని తన ఆర్థిక సంస్కరణల ద్వారా ప్రపంచ సంక్షోభం నుండి రక్షించిన మహానుభావుడని గొప్ప సాహితీవేత్త అని నిష్కలంకమైన చరిత్ర కలిగినవాడని అటువంటి ప్రధానమంత్రి ప్రపంచంలోని ఒక ప్రముఖ వ్యక్తిగా చరిత్రలో నిలిచిపోయారని నరసం గౌరవాధ్యక్షురాలు తేళ్లఅరుణ అన్నారు. ఆయన జీవితం పూలపాట కాదని పరిపాలనలో ఎన్నో సవాళ్లు ఎదుర్కొన్నారని మరణించిన తర్వాత కూడా ఆయనకు దక్కాల్సిన గౌరవం గురించి అందరూ ఆలోచించాలని నరసం ఉపాధ్యక్షురాలు మారేపల్లి సూర్య కుమారీ అన్నారు. ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నరసం రాష్ట్ర కోశాధికారి బీరం అరుణ, నరసం జిల్లా ఉపాధ్యక్షురాలు మారేపల్లి సూర్యకుమారి, ఎక్స్ ఎంపీపీ నాళం నరసమ్మ, చెరుకూరి లక్ష్మి, గుంటుపల్లి శ్రీదేవి, మలాన్, భాను, పి. నాగేంద్రమ్మ, సిహెచ్ కనకదుర్గ, తదితరులు పాల్గొన్నారు.

## ఎరువుల దుకాణంపై ఆకస్మిక తనిఖీ



కంభం, మేజర్‌న్యూస్: విజిలెన్స్, ఎన్ఫోర్స్మెంట్ ఒంగోలు వారు, స్థానిక వ్యవసాయ అధికారితో కలిసి ఎరువులు దుకాణాలపై దాడులు నిర్వహించారు. కంభం పట్టణంలోని విజేత ట్రేడర్స్, రంగస్వామి ట్రేడర్స్‌లో ఆకస్మికంగా తనిఖీలు చేయడం జరిగింది. ఈ సందర్భంగా సరైన పత్రాలు చూపించనీ కారణంగా విలువ 1,54000 రూపాయలు,5.6 టన్నులు ఎరువుల అమ్మకాలు నిలుపుదల చేశారు. అలాగే విజేత ట్రేడర్స్ నందు భౌతిక నిల్వలకు ఈపాస్ మిషన్ నిలువలకు వ్యత్యాసాలు ఉన్నందున 5,59 ,930 రూపాయల విలువగల 36 ఎరువులను సీజ్ చేసి 6ఎ కేసు నమోదు చేయడం జరిగింది. ఇందులో విజిలెన్స్ సిఐ రాఘవరావు, విజిలెన్స్ ఏవో కె.శివ నాగ ప్రసాద్, స్థానిక ఏవో షేక్ మహమ్మద్, విజిలెన్స్ హెడ్ కానిస్టేబుల్ రవికుమార్, కానిస్టేబుల్ సురేష్ బాబు పాల్గొన్నారు.

## బండారు మదన్‌కు ఆకుపాటి శుభాకాంక్షలు



పామూరు, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ ఒంగోలు నగర అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన బండారు మదన్‌ను ప్రకాశం జిల్లా మండల పరిషత్ సభ్యుల సంఘం అధ్యక్షుడు ఆకుపాటి వెంకటేష్ శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఒంగోలులోని ఆయన నివాసంలో పులగుచ్ఛంతో అభినందించి, శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈసందర్భంగా ఆకుపాటి వెంకటేష్ మాట్లాడుతూ మదన్ నాయకత్వంలో నగర టిడిపి పార్టీ మరింత బలపడుతుందన్న నమ్మకం ఉందన్నారు. యువతలో ఉత్సాహాన్ని కలిగించే విధంగా కార్యకర్తలంతా ఐక్యంగా పనిచేయాలన్నారు. పార్టీ పునాదులు పటిష్టం చేసే దిశగా మదన్ తగిన చొరవ చూపుతారని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి మిత్రులు పాల్గొన్నారు.

## లీలాజయకృష్ణమాచార్యకు ఉత్తమ సేవా పురస్కారం



ఒంగోలు, మేజర్ న్యూస్: శ్రీ విశ్వ వికాస భారతి సేవా సంస్థ ఆధ్వర్యంలో కృష్ణాజిల్లా కంకిపాడు నివాసి బ్రహ్మశ్రీ కొండిపర్తి లీలాజయకృష్ణమాచార్యకి ఉత్తమ సేవా పురస్కారం ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు శ్రీ విశ్వ వికాస భారతి సేవా సంస్థ వ్యవస్థాపకులు పోతులూరి శివబ్రహ్మాచార్యులు, విశ్వ వికాస భారతి సేవా సంస్థ గౌరవ సలహాదారులు దేపూరి వెంకట్రావు, ఉమ్మడిసింగ్ కాళేశ్వర శర్మ, బంగారు కల్యాణ్ కుమార్, విన్నకోట కోడూరి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.



## ప్రజలు భాగస్వామ్యంతో పాఠశాలలు అభివృద్ధి : ఎంఈఓ

ఉలవపాడు, మేజర్‌న్యూస్: బద్దిపూడి గ్రామానికి చెందిన ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఆడిట్ డిపార్ట్మెంట్ సీనియర్ ఆడిటర్ బల్లెకూర ఏడుకొండలు తనయుడు నీరజ్ ఇటీవల యూనియన్ బ్యాంక్‌లో అసిస్టెంట్ మేనేజర్‌గా ఉద్యోగం పొందిన సందర్భంగా వారి తల్లిదండ్రులు కీ.శే. బల్లెకూర రమణయ్య, సీతారావమ్మ స్మరించుకుంటూ గ్రామంలోని ఎంపీపీ పాఠశాలలు పియంపి కెఎంపిలో చదువుతున్న విద్యార్థులకు అవసరమైన 20 వేలు రూపాయలు విలువ చేసే విద్యా సామాగ్రిని శనివారం అందజేశారు. విద్యాశాఖాధికారి పివి రమణయ్య మాట్లాడు తూ పాఠశాలల అభివృద్ధిలో గ్రామస్తులు భాగస్వామ్యం కావటం పట్ల హర్షం వ్యక్తం చేశారు. నూతన వస్తువులు, దుస్తులు,పుస్తకాలు విద్యార్థుల నూతన ఉత్తేజాన్ని కలిగిస్తాయని, ప్రైమరీ సెక్షన్‌లోని ఉపాధ్యాయులు ప్లేవే మెథడాలజీ ఉపయోగించి విద్యార్థులకు చక్కని భోధన అందించాలని సూచించారు. వెలుగు ప్రాజెక్ట్ ఏ.పి.ఎం గోపినాథ్ మాట్లాడుతూ తాము పుట్టి పెరిగిన ఊరు, బాల్యంలో చదువుకున్న పాఠశాలలోని విద్యార్థులకు ఈ విధంగా విద్యాపరమైన సహకారం అందించడం తమ బాధ్యతన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపా ధ్యాయుని తాటితోటి వరలక్ష్మి,హైకోర్టు న్యాయవాది పంతగాని వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు కృష్ణయ్య, సురేష్, జిలాని, శ్రీనివాసులు, మధు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

## మహా న్యూస్‌పై దాడిని తీవ్రంగా ఖండించిన అప్పిశెట్టి ఉదయశంకర్



గిద్దలూరు,మేజర్‌న్యూస్: మహాన్యూస్‌పై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని అప్పిశెట్టి ఉదయ్ శంకర్ భారతీయ జనతా పార్టీ గిద్దలూరు పట్టణ అధ్యక్షులు ప్రకాశం జిల్లా దాడి చేసిన వారిపై పిడి యాక్ట్ పెట్టాలి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవ చూపి కఠిన చర్యలు తీసుకోవాలి భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు చోటు చేసుకోకుండా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుకుంటున్నానన్నారు.

## దోమకాటు వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

### అవగాహన ర్యాలీలో జిల్లా మలేరియా అధికారి మధుసూదన్‌రావు

గిద్దలూరు, మేజర్‌న్యూస్: దోమకాటు వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా మలేరియా అధికారి ఎన్.మధుసూదన్‌రావు సూచించారు. రాజు పారా మెడికల్ కాలేజ్ విద్యార్థులతో మలేరియా, డెంగ్యూ, మొదదువాపు తదితర వ్యాధులపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం గిద్దలూరు మున్సిపల్ కమిషనర్‌తో పారిశుద్ధ్యం, దోమల నివారణ, నియంత్రణ చర్యల పై సమావేశం నిర్వహించారు. దోమ కాటు వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ముందస్తు అవగాహనతోనే విష వ్యాధుల నుండి ప్రజలు సురక్షితంగా బయట పడగలరని పేర్కొన్నారు. కార్యక్రమంలో గిద్దలూరు సబ్ యూనిట్ అధికార్లు ఐ.రమేష్, జీ. వెంకటేశ్వర్లు, ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





## 9న సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

నాగులుప్పలపాడు, మేజర్‌న్యూస్ : కార్మిక చట్టాలను కాలరాస్తూ కేంద్రప్రభుత్వం తీసుకు వచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను రద్దుచేయాలని కోరుతూ జులై 9 వతేదిన తలపెట్టిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు కాలం సుబ్బారావు తెలిపారు. శనివారం మండలంలోని ఉప్పుగుండూరులో పంచాయతీ కార్మికులతో జనరల్ బాడీ సమావేశం ఏలీషా అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా సుబ్బారావు మాట్లాడుతూ కేంద్రప్రభుత్వం 29 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్‌లను తీసుకురావడం దుర్మార్గమైన చర్య అన్నారు. తద్వార భవిష్యత్‌లో యూనియన్‌లు ఏర్పాటు చేసుకోవడం కష్ట తర మవుతుందని ఆవేదన వ్యక్తం చేసారు కార్మికుల సమస్యల పరిష్కారం కొరకు కార్మిక ఉద్యోగ వర్గాలకు చివరి ఆయుధమైన సమ్మె చేసే హక్కు నిర్వీర్య మవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల అధ్యక్ష, కార్యదర్శులు ఎన్. రామారావు, జి. బసవపున్నయ్య, సీనియర్ నాయకురాలు సుబ్బులమ్మ, కార్మికులు మగ్గారావు, తిరపతయ్య, తదితరులు పాల్గొన్నారు.

నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

## సిపిఐ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయండి



కనిగిరి, మేజర్‌న్యూస్: భారత కమ్యూనిస్ట్ పార్టీ (సిపిఐ) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మహాసభలను విజవంతం చేయాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యెనుబరి రవీంద్రబాబు అన్నారు. గురువారం కనిగిరి మున్సిపాలిటీ నందు దర్శి చెంచయ్య భవన్ లో రాష్ట్ర మహాసభల కరపత్రాలను సిపిఐ కనిగిరి నియోజకవర్గ నాయకులు చేతులమీదుగా రాష్ట్ర మహాసభల కరపత్రాలను ఆవిష్కరించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిపిఐ రాష్ట్ర మహాసభలు ప్రకాశం జిల్లాలో మొట్ట మొదటి సారిగా జరుగుతున్నాయని అన్నారు. రాష్ట్ర మహాసభలు ఆగస్టు నెలలో 20, నుండి 25 వ తేదీ వరకు ఒంగోలులో జరుగుతాయని తెలిపారు .కార్మికులు కష్టజీవులు అండగా ఉండేందుకు కమ్యూనిస్టు పార్టీ నిరంతరం పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి జి పి రామారావు కనిగిరి నియోజకవర్గ సహాయ కార్యదర్శి పందిటి మోహన్ మండల సహాయ కార్యదర్శి గులాం హుస్సేన్, ఏఐటీయూసీ నాయకులు గుజ్జుల బాలిరెడ్డి, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు పవన్ కళ్యాణ్, ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు, ఏఐటియుసి నాయకులు కాసిం పిరా తదితరుల పాల్గొన్నారు.

## మొహరం పండుగ వేడుకలు ప్రారంభం



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: హిందూ ముస్లింలు మతసామరస్యంగా నిర్వహించుకునే పీర్ల పండగ,(మొహరం) వేడుకలు శనివారం నుంచి ప్రారంభమైంది వారం రోజులు పాటు జరిగాయి వేడుకలు శనివారం ప్రారంభమై జూలై నెల ఏడో తేదీ సోమవారం వరకు పది రోజులు పాటు నిర్వహిస్తున్నట్లు ముజావర్లు తెలిపారు ఈ సందర్భంగా ముజావర్లు ఈనెల పట్టణంలోని పేర్ల సావిత్రి దగ్గర మండలంలోని కంకణంపాడు జంగనాచపల్లి చోడవరం మొగులూరు గ్రామాల్లోని దర్గాలను ప్రత్యేక విద్యుత్ దీపాలతో సుందరంగా తీర్చిదిద్దపాటు పేర్లను ప్రత్యేకంగా అలంకరించారు అదేవిధంగా పేర్ల గుమ్మటాన్ని గ్రామోత్సవం చేసేందుకు విశిష్ట అలంకరణలతో సిద్ధం చేస్తున్నారు మొహరం వేడుకల్లో భాగంగా ముఖ్య ఘట్టాలు ఈనెల 30వ తేదీ సోమవారం పీర్ల పెట్టిలు దించి ఉత్సవం నిర్వహించుట జులై రెండవ తేదీన పీర్ల గుండం తవ్వించటం నాలుగో తేదీన చిన్న సరిగతు గ్రామోత్సవం ఐదో తేదీ సందు 6న పెద్ద సరి గత్తు ఏడో తేదీన పీర్లు వేకువజామున గుండ ప్రవేశం అనంతరం సాయంత్రం పేర్ల జలప్రవేశంతో మొహరం వేడుకలు ముగుస్తాయని ముజాపర్లు నాగూర్ షరీఫ్ భాషాలు తెలిపారు

## శానిటేషన్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



గిద్దలూరు, మేజర్‌న్యూస్: ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న శానిటేషన్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ జులై 9వ తేదీన దేశవ్యాప్తంగా సమ్మె చేస్తున్నామని గిద్దలూరు ఎంఈఓ కార్యాలయం నందు సమ్మె నోటీసు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా స్కూల్ శానిటేషన్ వర్కర్స్ యూనియన్ నాయకులు ఎస్.కె సమీరా, ఎం మేరీ కుమారి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న స్కూల్ శానిటేషన్ వర్కర్స్ కి కనీస వేతనం అమలు చేయాలని, ప్రతినెల మొదటి వారంలో జీతాలు చెల్లించాలని, వేసవిలో స్కూల్ సెలవు రోజుల్లో పూర్తిస్థాయి జీతం చెల్లించాలని, శానిటేషన్ వర్కర్స్ పై రాజకీయ తొలగింపులు ఆపాలని, రిటైర్మెంట్ బెనిఫిట్, పెన్షన్ సౌకర్యం కల్పించాలని, పాఠశాలలో పనిచేస్తున్న వర్కర్స్ ను కార్మికులుగా గుర్తించాలని నాలుగు లేబర్ కోడ్స్ లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ జులై 9వ తేదీన గిద్దలూరు మండలం లో ఉన్న అన్ని పాఠశాలలో పనిచేస్తున్న శానిటేషన్ వర్కర్స్ సమ్మె చేస్తున్నామని సమ్మె నోటీసు ఈరోజు ఇవ్వడం జరిగింది. కార్యక్రమంలో యూనియన్ నాయకులు మల్లీశ్వరి పీరాంబి వై రాధ ఎస్.కె మౌలాబి తదితరులు పాల్గొన్నారు.

# త్రిపురాంతకం మండలానికి గృహాలు మంజూరు: ఈఈ వెంకట్రావు



త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం గృహ నిర్మాణ శాఖ నుండి త్రిపురాంతకం మండలానికి 1109 గృహాలు అదనంగా మంజూరు చేసినట్లు గృహ నిర్మాణ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి . వెంకటరావు తెలిపారు. త్రిపురాంతకం లోని గృహ నిర్మాణ శాఖ కార్యాలయంలో తనను కలిసిన విలేకరులతో ఈ ఈ వెంకట్రావు మాట్లాడుతూ త్రిపురాంతకం హౌసింగ్ లేఅవుట్ ను శని వారం సందర్శించారు అనంతరం స్థానిక కార్యాలయంలో కలిసిన విలేకరులతో మాట్లాడుతూ నూతనంగా గృహ నిర్మాణాలు చేసుకునేవారికి 1109 గృహాలను అదనంగా మంజూరు చేసినట్లు ఆయన వెల్లడించారు కాగా ప్రభుత్వం ప్రత్యేకంగా ఎస్. సి. బిసి లకు ప్రత్యేకంగా 50 వేల రూపాయలు ఉచితంగా అదనపు ఆర్థిక సహాయం అందజేస్తున్నారని గిరిజనులైన యానాది ఎరుకల సుగాలీలకు 75 వేల రూపాయలు. అడవుల్లో నివాసం ఉండే చెంచులకు లక్ష రూపాయలు గతంలో ప్రభుత్వం గృహ నిర్మాణానికి అందజేసే దానికన్నా అదనంగా లక్ష రూపాయలు అందజేస్తుందని ఈ ఆర్థిక సహాయాన్ని ఎస్సీ ఎస్టీ బీసీలు లబ్ధి పొంది నిర్మాణం చేపట్టి ఆర్థిక పరిస్థితులు సక్రమంగా లేక నిలిచిపోయిన వారికి ఈ అవకాశం ఎంతో చేయూతగా ఉంటుందని అలాంటివారు ఈ ఉచిత ఆర్థిక సహాయాన్ని పొంది త్వరితగతిన నిర్మాణం చేపట్టాలని కోరారు కాగా త్రిపురాంతకం మండలంలో గతంలో మంజూరైన గృహాల్లో ప్రస్తుతం 487 గృహాలు పూర్తయ్యాయని ఆయన అన్నారు అందులో భాగంగా 622 మంజూరైన వాటిలో 267 ఇంతవరకు నిర్మాణాలు మొదలు పట్టలేదని ఆయన అన్నారు కాగా అందు లో 355 గృహాలు నిర్మాణాలు జరుగుతు న్నాయని ఆయన పేర్కొ న్నారు. ఇంతవరకు గృహ నిర్మాణాలు చేపట్టనివా రికి ప్రభుత్వం అందించే ఇసుక సిమెంటు ఇనుము యధావిధిగా అందజేస్తుందని ఆయన అన్నారు ఈయన వెంట ఎర్రగొండపాలెం హౌసింగ్ సురేష్ బాబు మార్కాపురం హౌసింగ్ డీఈఈ ఏ పవన్ కుమార్ స్థానిక ఏఈఈ డి శ్రీను సిబ్బంది ఉన్నారు.

## ఉచిత నట్టల నివారణ మందుల పంపిణీ





తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని గొర్రెలు మరియు మేకలకి ఉచిత నట్టల నివారణ మందులు పంపిణీ కార్యక్రమంలో భాగంగా తర్లుపాడు మండలంలోని మంగళకుంట గ్రామంలో గొర్రెలు మరియు మేకల సమూహ ఉచిత నట్టల నివారణ కార్యక్రమంను వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డా.డి. విష్ణు వర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈకార్యక్రమానికిమార్కాపురం పశుసంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డా.రమేష్ హాజరై,నిర్వహణనుపర్యవేక్షించారు. ఈ సందర్భంగా మొత్తం 3,760 గొర్రెలు మరియు మేకలకు నట్టల మందులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సన్నజీవాల కాపారులకి డా. రమేష్, క్రింది అంశాలపై అవగాహన కల్పించారు. నట్టల మందు తాపించడం వలన జీవలలో మరణాలు నివరించబడుతాయ్. పిల్లలు అధిక బరువుతో జన్మిస్తాయి. జీవాలు త్వరతిగతిన బరువు పెరిగి, అధిక రాబడి పొందే అవకాశం ఉంటుంది. జీవాలు ఆరోగ్యంగా, బలంగా , చురుకుగా ఉండి వ్యాధిని తట్టుకొనే శక్తిని పొందుతాయి. గోర్రెలు, మేకల్లో వచ్చు సీజనల్ వ్యాధుల గురించి మరియు తీసుకోవాల్సిన జాగ్రత్తలు , యాజమాన్య పద్ధతుల గురించి సన్నజీవాల కాపారులకి వివరించడం జరిగింది. అలానే ప్రభుత్వం అమలు పరిచిన సన్నజీవాల పశు భీమా పథకం గురించి సన్న జీవాల కాపారులకి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పశు వైద్య అధికారి డా డి విష్ణువర్ధన్ రెడ్డి, VA బి. త్రినాథ్ రెడ్డి, AHA జీ.పుణ్యవతి, పశు సంవర్ధక శాఖ సిబ్బంది మరియు సన్నజీవాల కాపరులు పాల్గొనడం జరిగింది

## లో గ్రేడ్ పొగాకు మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు



కనిగిరి, మేజర్‌న్యూస్: కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే స్పందిందించి మార్క్‌ఫెడ్ ద్వారా రెండు వేల కోట్లు కేటాయించి లో గ్రేడ్ పొగాకును కొనుగోలు చేయాలని శనివారం ఉదయం పొగాకు బోర్డు కార్యాలయాన్ని రైతుసంఘం ఆధ్వర్యంలో రైతులు ముట్టడించారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా కమిటి సభ్యులు పిల్లి తిప్పారెడ్డి మాట్లాడుతూ రైతులు వద్దన్న నెంబర్ పొగాకు మాత్రమే కొనుగోలు చేశారని ఎక్కువ మొత్తం లో ఉన్న లో గ్రేడ్ కొనుగోలు చేయలేదని అన్నారు. ఏడాది మొత్తం ఎంతో శ్రమించి పొగాకు పండించినా ,కొనే దిక్కు లేకపో వడంతో రైతులు అయోమయంలో ఉన్నార న్నారు. పొగాకు బోర్డు సూపరిడెంట్ రైతుల పక్షం కాకుండా వ్యాపారులకు అనుకూలంగా వ్యవహరిస్తున్నారని రైతులు ఆరోపించారు . ఈ కార్యక్రమంలో రైతులు సిహెచ్ వెంకట్రావు,బి, శ్రీను ,నాగేశ్వరరావు,రేగుల తిరుపతయ్య, కుందురు సుబ్బారావు ,గుదే బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ షాపులు, పెట్రోలు బంకులు, గ్యాస్ కంపెనీని తనిఖీ



సంతనూతలపాడు, మేజర్ న్యూస్: మండలంలోని రేషన్ షాపులు, శ్రీ అయ్యప్ప ఇండియన్ గ్యాస్ గూడెం, స్థానిక పెట్రోల్ బంకులను ఎన్ఫోర్స్మెంట్ డిప్యూటీ తహసిల్దార్ ఆర్.వి.ఎస్. కృష్ణ మోహన్, సంతనూతలపాడు తహసిల్దార్ ఎస్. ఎల్. నారాయణ రెడ్డి తదితర బృందం శనివారం తనిఖీలు చేశారు. సంతనూతలపాడులోని రేషన్ షాపులు 7, 4లకు సంబంధించి రేషన్ డీలర్లు ఎన్.మాధవి లత, బొడ్డు నాగార్జున దుకాణాలను మొదటి ఈ బృందం తనిఖీ చేశారు. తదుపరి స్థానిక పెట్రోల్ బంకులు, గ్యాస్ గూడెంను వీరు తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా వీరు కొలతలు నిర్వహించారు. జిల్లా అధికారులు ఆదేశాల మేరకు వీరు తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా సక్రమంగా ఉన్నట్టు అధికారులు గుర్తించారు.



## ఆయుష్ సమస్యలు పరిష్కరించుటకు కృషి చేయాలి

కర్లపాలెం, మేజర్‌న్యూస్: ఆయుష్ సమస్యలు పరిష్కారంకు బాపట్ల ఎంపీ , భారత ఆయుష్ మంత్రిత్వ సలహాకమిటీ శాశ్వత ప్రత్యేక ఆహ్వానిత సభ్యులు శ్రీ తెన్నేటి కృష్ణ ప్రసాద్ కు ఏపీ గజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు,ప్రభుత్వ ఆయుర్వేద వైద్యాధికారుల సంఘ ఈసీ మెంబర్ డాక్టర్ సిద్ధార్థ పాతూరు విన్నవించారు. ఈ సందర్భంగా సిద్దార్ధ మాట్లాడుతూ బిరాష్ట్ర ప్రభుత్వం,కేంద్ర ప్రభుత్వ నిధుల సహకారంతో రాష్ట్రంలో విశేష సేవలు అందిస్తున్న ఆయుష్ శాఖ ఆసుపత్రుల లోతగినంత సిబ్బంది ఉండేలానియామకాలు చేపట్టాలని, పార్ట్ టైం స్వీపర్లరిటైర్మెంట్ వయస్సు 62 సంవత్సరాలు పెంచాలని,ప్రతి ఆయుష్ డిస్పెన్సరీలకు తగినంతస్థలాన్ని కల్పించెందుకు సహకరించాలని, ఇప్పుడిప్పుడే ప్రాచుర్యంకలుగుతున్న ఆయుష్ శాఖను మరింత బలోపేతానికి సహకారం అందించాలని,వైద్యులకు ,డీడీఓ, ఎఫ్ ఆర్ ఎస్ , సి ఎల్ అప్రూవల్ అధికారం తిరిగి ఇవ్వాలని కోరారు. అలోపతి వైద్యులతో సమానంగా సెలవులుఇవ్వాలని తదితర సమస్యలు పరిష్కరించాలని ఎంపీ తెన్నేటి కృష్ణ ప్రసాద్ ను కలిసి వివరించారు. భారత ప్రభుత్వ ఆయుష్ శాఖ సలహాదారులుగా నియమితులైనందుకు తెన్నేటి కృష్ణ ప్రసాద్ ను దుశాలువాతోసత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## కస్తూర్బా పాఠశాల అభివృద్ధి పనులు



వెలిగండ్ల: మేజర్‌న్యూస్ మండల కేంద్రమైన వెలిగండ్ల కస్తూర్బా గాంధీ పాఠశాలలో ఐదు లక్షల రూపాయలు జడ్పీ నిధుల నుండి వెలిగండ్ల జడ్పిటిసి గుంతక తిరుపతిరెడ్డి సహకారంతో వెలిగండ్ల కస్తూర్బా గాంధీ పాఠశాల నందు భూమి ని చదును చేసి విద్యార్థులకు అణువుగా వెలిగండ్ల సర్పంచ్ తాతపూడి సురేష్ బాబు దగ్గరుండి లెవలింగ్ చేయించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల ఆవరణ అపార శుభ్రంగా ఉండటంతో భూమి ఇచ్చుతగ్గులు ఉండటం వల్ల విద్యార్థినిలు ఆడుకునేందుకు అణువుగా లేకపోవడంతో వెలిగండ్ల జడ్పిటిసి గుంటకల్ తిరుపతిరెడ్డి సహకారంతో ఈ భూమిని చదును చేయించడం జరిగిందని ఈ క్రమంలో వారికి కృతజ్ఞతలు తెలిపారు.

# కూటమి ప్రభుత్వంలో సంక్షేమం

**మండల టిడిపి అధ్యక్షుడు బొమ్మనబోయిన వెంగయ్య**



సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో టిడిపి కూటమి ప్రభుత్వం అన్నివర్గాల సంక్షేమానికి కృషిచేస్తున్నట్లు మండల టిడిపి అధ్యక్షుడు, ఎంపిటిసి డాక్టర్ బొమ్మనబోయిన వెంగయ్య, సర్పంచ్ కామనబోయిన రమణమ్మ వెంకట స్వామి అన్నారు. శనివారం మండలంలోని చెర్లోపల్లె గ్రామంలో రాష్ట్రప్రభుత్వం పశుసంవర్ధకశాఖ జీవాలకు ఉచితంగా అందించిన నట్టల నివారణ మందు పంపిణీ చేశారు. ఈసందర్భంగా జీవాలకు మందులువేసి అనంతరం మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అన్నివర్గాల ఆర్థిక సంక్షేమ అభివృద్ధికి ప్రత్యేకంగా కృషిచేస్తున్నట్లు అందులో భాగంగా గొర్రెలు,మేకలకు నట్టలు నివారించడానికి ముందస్తుగా ఉచితంగా మందులు పంపిణీ చేస్తున్నట్లు అదేవిధంగా పశువైద్య సిబ్బందిని అందుబాటులో ఉంచి వ్యాధుల నివారణకు తగుచర్యలు తీసుకుంటున్నట్లు పశు,జీవ పోషకులు ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు డాక్టర్ బి.వెంగయ్య, సర్పంచ్ కామనబోయిన ఆర్.వెంకట స్వామి, పశువైద్య సహాయకురాలు నాగవేణి, గొర్రెల పెంపకందార్లు కామనబోయిన వెంకటనారాయణ, గుజ్జుల ఈశ్వరరావు,కె.తిరపతయ్య, పలువురు స్థానికులు పాల్గొన్నారు.

# మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ ఆపాలి

**పిడిఎస్‌యు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎల్.రాజశేఖర్**

ఒంగోలు, మేజర్‌న్యూస్: కూటమి ప్రభుత్వం ఎన్నికలలో హామీ ఇచ్చిన 'అందరికీ ఉచిత వైద్యం, విద్య అనే హామీని తుంగలో తొక్కటానికి పాల్పడిందని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎల్.రాజశేఖర్ విమర్శించాడు. శనివారం నాడు ఒంగోలులోని మాదాల నారాయణ స్వామి భవనంలో జరిగిన విలేకరుల సమావేశంలో రాజశేఖర్ మాట్లాడుతూ గత ప్రభుత్వం జాతీయ వైద్య మండలి అనుమతితో రాష్ట్రానికి 17 మెడికల్




కళాశాలని మంజూరు చేయించిందన్నారు. ఈ విధానం అమలు అయితే దాదాపు 50 శాతం సీట్లు యాజమాన్యాల చేతుల్లోకి పోయే ప్రమాదం ఉందని, తక్షణమే దీనిని విరమించుకోవాలని, లేదంటే ప్రైవేట్ కళాశాల ముందు ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యు జిల్లా కార్యదర్శి జే.వెంకటేష్, నగర అధ్యక్షులు వి.కోటి, నాయకులు వెంకటకృష్ణ, శీను, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# సీనియర్ జర్నలిస్టు కమలాకర్‌కు మాతృవియోగం

**కాటి సీతమ్మ మృతదేహానికి ఎమ్మెల్యే ఎం.ఎం కొండయ్య నివాళి**

**కుటుంబ సభ్యులకు పరామర్శ**

చీరాల, మేజర్‌న్యూస్: సీనియర్ జర్నలిస్టు నేటి సూర్య దినపత్రిక జిల్లా ఇన్చార్జి కాటి కమలాకర్‌కు మాతృవియోగం కలిగింది. పేరాల ఏడవ వార్డు ఆనందపేటలో నివాసం ఉంటున్న కాటి సీతమ్మ (70)గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం తుది శ్వాస విడిచారు. విషయం తెలుసుకున్న చీరాల శాసనసభ్యులు మద్దలూరి మాలకొండయ్య ఆనంద్‌పేటలోని వారి స్వగృహానికి చేరుకొని వారి తల్లి మృతదేహానికి నివాళులర్పించి



కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పత్రికారంగంలో ఎంతో కాలంగా సేవలందిస్తున్న కాటి కమలాకర్ తల్లి గారైన కాటి సీతమ్మ మృతి చాలా బాధాకరం అన్నారు. జర్నలిస్టు కమలాకర్ కుటుంబానికి ధైర్యం చెప్పి, తమవంతు సహాయం తప్పకుండా అందిస్తామని భరోసా ఇచ్చారు. ఈ నేపథ్యంలో జిల్లాలోని పలు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ జర్నలిస్టులు సంఘాల ప్రతినిధులు, ప్రజా ప్రతినిధులు కూడా అక్కడికి చేరుకొని నివాళులు అర్పించారు. శనివారం జరిగిన అంత్యక్రియలలో పాల్గొని ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కౌతువరపు జనార్ధన్, పిక్కి నారాయణ, నర్రా బ్రహ్మయ్య, చావలి వాసు, నాదెండ్ల కోటేశ్వరావు, మల్లీ రామకృష్ణ, లాయర్లు గౌరవ రమేష్ కొమ్మనబోయిన నాగేశ్వరావు, తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నవోదయలు సీటు సాధించిన ధనుష్ కోటిని అభినందించిన సామంతపూడి



పొదిలి, మేజర్‌న్యూస్: 2024 25 నవోదయ పరీక్షల్లో సీటు సాధించిన ధనుష్ కోటిని శుక్రవారం మండల విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు సామంతపూడి నాగేశ్వరరావు, జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం మహిళా అధ్యక్షురాలు వినుకొండ శ్యామల మల్లికార్జున్‌లు అభినందించారు. ధనుష్ కోటి భవిష్యత్తులో మరెన్నో ఉన్నత శిఖరాలు అధిరోహించి తల్లిదండ్రులు వినుకొండ కిరణ్ కుమార్, పార్వతి లకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. అనంతరం ధనుష్‌కోటితో పాటు తల్లిదండ్రులకు సామంతపూడి నాగేశ్వరరావు, వినుకొండ శ్యామల మల్లికార్జునల ఆధ్వర్యంలో విశ్వబ్రాహ్మణలు శాలువాలు కప్పి, పూల మాలలు వేసి, మెమొంటోలు అందించి ఘనంగా సత్కరించారు. తదితరులు నాయకులు పాల్గొన్నారు

## ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలి

వేటపాలెం, మేజర్‌న్యూస్: మండలంలోని ఎంఈఓ ఆఫీసు నందు మండల విద్యాశాఖ అధికారుల ఆధ్వర్యంలో సీఆర్పీలు, ఐఆర్టీలు, పిటిఐడబ్ల్యులు, అంగనవాడి ఉపాధ్యాయినీలతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మండల విద్యాశాఖ అధికారులు జె.వెంకట సుబ్బయ్య, ఐ.పురుషోత్తం, సీఆర్పీలు, ఐఆర్టీలు, పిటిఐడబ్ల్యులను ఉద్దేశించి మాట్లాడుతూ మండలంలోని ఐదు సంవత్సరములు నిండిన విద్యార్థుల వివరాలను సేకరించి, ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని, తద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచాలని, అందుకోసం మండలంలోని ఉపాధ్యాయుల సహకారం తీసుకొని ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని కోరారు.






## పాఠశాల సిమెంటు రోడ్డుకు ఇరువైపుల కంప తొలగించండి

పెద్దారవీడు, మేజర్‌న్యూస్: పెద్దారవీడు మండలం తంగిరాల పల్లి గ్రామ ప్రభుత్వ ఉన్నత పాఠశాల నుండి గ్రామంలోకి వెళ్లే సిమెంటు రోడ్డుకు ఇరువైపులా చిల్లచట్లతో పెద్ద అడవిలో దర్శనమిస్తుంది. ఈ రోడ్డుపై ప్రతినిత్యం గ్రామ సచివాలయ ఉద్యోగస్తులు, గ్రామంలో నివసించే వారు, గ్రామంలో తాగునీటి కోసం ట్రాక్టర్లు వెళ్తూ ఉంటాయి. అలానే గ్రామం నుండి పిల్లలు స్కూలుకు చదువుకొనడానికి ప్రతినిత్యం వస్తు పోతూ ఉంటారు ఈ చిల్ల చెట్ల వలన పాములు మొదలగు వాటి వలన పిల్లలు ఆ దారిన రావటానికి భయభ్రాంతులకు గురి అవుతున్నారు కావున ప్రభుత్వ అధికారులు, ప్రజా ప్రతినిధులు సిమెంటు రోడ్డుకు ఇరువైపులా ఉన్న చిల్ల చెట్లను తొలగించి విష జంతువుల నుండి బడికి వెళ్లే పిల్లలను, పెద్దలను కాపాడవలసినదిగా గ్రామస్తులు వేడుకొనుచున్నారు.

## జి. ఎల్.పురంలో పర్యటించిన కేంద్ర బృందం



చీమకుర్తి, మేజర్‌న్యూస్: మండలంలోని జి.ఎల్.పురం గ్రామంలో స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ 2025 కార్యక్రమంలో భాగంగా కేంద్ర బృందము జి.రవి వర్మ, జి.సుధీర్, సందీప్ పర్యటించుట జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామంలో పారిశుధ్యం, మురుగు నీటి నిర్వహణ, తడి చెత్త- పొడి చెత్త సక్రమ నిర్వహణ, SWPC Shed సందర్శించి కంపోస్ట్ తయారీ గురించి, మరుగు దొడ్ల వినియోగము గురించి విచారణ చేసి కుటుంబముల వారితో విచారణ జరిగింది. అంగన్వాడి సెంటర్లలో మరుగుదొడ్లు, పాఠశాలలో మరుగుదొడ్ల వినియోగము, పారిశుధ్య నిర్వహణ, ప్రార్థన మందిరాల వద్ద పారిశుధ్య పరిస్థితుల గురించి సర్వే నిర్వహించి ఆయా గ్రామపంచాయతీకి ర్యాంక్ ఇవ్వడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఎంపీడీవో వి. శ్రీనివాసరావు, టి. శాంతిప్రియ, స్వచ్ భారత్ కన్సల్టెంట్ ఖాజావలీ ,పంచాయతీ కార్యదర్శి , ఇంజినీరింగ్ సహాయకులు, గ్రామప్రజలు పాల్గొన్నారు.

## కుళ్లిపోయిన మృతదేహం లభ్యం

టంగుటూరు, మేజర్‌న్యూస్: మండలంలోని వల్లూరు గ్రామంలో గల జాతీయ రహదారి సమీపంలో గల పొలాల్లో గుర్తుతెలియని కుళ్ళిపోయిన మగ వ్యక్తి మృతదేహం లభించినట్లు ఎస్సై వి.నాగ మల్లేశ్వర రావు తెలిపారు. మృతదేహం వయస్సు 35 నుండి 50 సంవత్సరాల మధ్య వయసు గల వ్యక్తి ఒంటి మీద బ్రౌన్ రంగు కలిగి ఉన్న ఫుల్ హ్యాండ్ షర్ట్, నలుపు రంగు కాటన్ ప్యాంటు వేసుకుని ఉన్నట్లు తెలిపారు. మృతుడు షర్టు కాలర్ వద్ద కమల్ టైలర్స్ లేడీస్, జెంట్స్ ఒంగోలు అని లేబుల్ కలిగి ఉన్నట్లు తెలిపారు. చనిపోయిన వ్యక్తి సుమారు 15 నుండి 20 రోజుల క్రితం చనిపోయి ఒళ్లంతా కుళ్ళిపోయి పొలములో చనిపోయే బోర్లా పడి ఉన్నట్లు తెలిపారు. మృతిని గుర్తు పెట్టిన వెంటనే ఈ 9121102137 నెంబర్‌కు ఫోన్ చేయవలసిందిగా ఎస్ఐవి నాగమల్లేశ్వరరావు తెలిపారు.

## హుస్సేన్ పురం పంచాయతీ పార్టీ అధ్యక్షులుగా తమ్మినేని పెద్దిరెడ్డి

వెలిగండ్ల, మేజర్‌న్యూస్: కనిగిరి శాసద్యులు డా.ముక్కు ఉగ్ర నర్సింహా రెడ్డి ఆదేశాల మేరకు మండలంలోని హుస్సేన్ పురం పంచాయతీ పార్టీ అధ్యక్షులుగా తమ్మనేని పెద్దిరెడ్డి నీ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఇంకా 54వ బూత్ ఇంచార్జిగా కోలా నరేష్, 56 బూత్ ఇంచార్జిగా అక్కి వెంకటేశ్వర్లు రెడ్డి లను ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ముత్తిరెడ్డి వెంకట రెడ్డి, నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షులు కేలం ఇంద్ర భూపాల్ రెడ్డి, మండల తెలుగు యువత అధ్యక్షులు కర్ణాటి భాస్కర్ రెడ్డి, పార్టీ నాయకులు కర్ణాటి వెంకటేశ్వర్లు రెడ్డి, మాజీ అధ్యక్షులు మహేష్ రెడ్డి, అక్కి రాజేంద్ర రెడ్డి, కంచర్ల జయరావ్, పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గోవాలో జాతీయ సబ్ జూనియర్ బ్యాడ్మింటన్ టోర్నీలో దండు ఆశశ్రీకు బంగారు పతకం



ఒంగోలు, మేజర్‌న్యూస్: గోవాలోని నవేలిమ్‌లో జూన్ 23 నుండి 28 వరకు నిర్వహించిన అఖిల భారత సబ్ జూనియర్ ర్యాంకింగ్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్ 2025లో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన దండు ఆశ గర్ల్స్ సింగిల్స్ విభాగంలో గోల్డ్ మెడల్, డబుల్స్ విభాగంలో కాంస్య పతకం సాధించి తన ప్రతిభ ను చాటుకుంది. ఫైనల్లో మహారాష్ట్రకు చెందిన కైరా రైనాపై 21-17, 16-21, 21-19 తేడాతో విజయం సాధించింది. సెమీ ఫైనల్లో బెంగళూరుకు చెందిన లిపుణ్య ఎం.ఎన్.లిపై 21-14, 21-15 స్కోర్‌తో గెలిచింది. ప్రస్తుతం ఆల్ ఇండియా అండర్-13 ర్యాంకింగ్స్‌లో నంబర్ 2గా ఉన్న ఆశ శ్రీ, ఈ గోల్డ్ మెడల్ విజయంతో నంబర్ 1 స్థానం దక్కించుకునే అవకాశాన్ని బలపరచుకుంది. ఈ గెలుపు ఆమె కెరీర్‌లో మరొక కీలక మైలురాయిగా నిలిచింది.

## ఆర్థిక సంస్కరణల రూపకర్త పివి

### మాజీ ప్రధాని పివికి నివాళులర్పించిన గొట్టిపాటి లక్ష్మి



దర్శి, మేజర్‌న్యూస్: మాజీ ప్రధానమంత్రి, భారతరత్న పీవీ నరసింహారావు జయంతి సందర్భంగా ఆ మహనీయుని స్మృతికి ఘన నివాళులు అర్పిస్తున్నానని, తొలి తెలుగు ప్రధానిగా, ఆర్థిక సంస్కరణల రూపకర్తగా ఆయన కీర్తిగడించారని దర్శి నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ అన్నారు. బహుముఖ ప్రజ్ఞాశాలి పీవీ నరసింహారావు, దేశానికి, రాష్ట్రానికి ఆయన చేసిన సేవలను ప్రతి ఒక్కరూ గుర్తించుకోవాలని డాక్టర్ లక్ష్మి కోరారు.

## పోలీస్‌శాఖకు ఆధునిక డ్రోన్ బహూకరణ

### - తాళ్లూరు పోలీస్‌స్టేషన్‌కు అందజేత

తాళ్లూరు, మేజర్‌న్యూస్: జిల్లా పరిధిలో లా అండ్ ఆర్డర్ నిర్వహణ, నేరాలు నియంత్రణ, ట్రాఫిక్ నియంత్రణ, అసాంఘిక కార్యకలాపాలపై నిఘా, విపత్తు నిర్వహణ, ఇతర పోలీసింగ్ అవసరాల నిమిత్తం మండలంలోని విఠలాపురం కాలనీ చెందిన మారం అనంతరెడ్డి, వైకుంఠ రామాలయం దేవాలయ కమిటీ వారు శనివారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో అత్యాధునిక సాంకేతికత కూడిన డిజెఐ ఎయిర్3ఎస్ డ్రోన్ కెమెరాను జిల్లా ఎస్పీకి అందచేశారు. పోలీస్ శాఖ పట్ల సామాజిక బాధ్యత, సేవా దృక్పథాన్ని చూపుతూ, డ్రోన్‌ను బహుకరించడం అభినందనీయమని బహుకరించబడిన డ్రోన్‌ను తాళ్లూరు పోలీస్ స్టేషన్‌కు జిల్లా ఎస్పీ అందజేశారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలోని చైన్ స్నాచింగ్‌లు, ఈవ్ టీజింగ్, రోడ్డు ప్రమాదాలు, అసాంఘిక కార్యకలాపాలకు అనుకూలమైన శివారు ప్రాంతాలు, తోటలు, బహిరంగ ప్రదేశాలు వంటి ప్రదేశాలను ముందుగా గుర్తించి, అక్కడ డ్రోన్ల ద్వారా నిఘా ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.




## ఉపాధ్యాయులు బయోమెట్రిక్‌లో సమయపాలన పాటించాలి

### జిల్లా విద్యాశాఖ అధికారి కె.కిరణ్‌కుమార్

కొత్తపట్నం, మేజర్‌న్యూస్: పాఠశాలల్లో ఉపాధ్యాయులు సమయపాలన పాటించి 9 గంటల లోపు బయోమెట్రిక్ వేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి జిల్లా విద్యాశాఖ అధికారి ఏ. కిరణకుమార్ అన్నారు. విద్యా వనరుల కేంద్రం నందు నిర్వహించిన ప్రధానోపాధ్యాయుల సమావేశానికి ముఖ్యఅతిథిగా ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యార్థుల హాజరు ప్రతిరోజు సమయానికి హాజరు కావాలని అన్నారు. ఆధార్ లేకపోయినప్పటికీ ప్రతి పాఠశాలలో విద్యార్థులను చేర్చుకోవాలన్నారు. ఆహ్లాదకరమైన ఆహ్లాదకరమైన అభ్యాసనం కల్పించాలని తెలిపారు. విద్యార్థుల అభిరుచులు ఆసక్తులు పెరిగేటట్లు చేయవలసిన బాధ్యత అన్నారు. మధ్యాహ్న భోజన పథకం పట్ల శ్రద్ధ వహించాలని తెలిపారు. విద్యార్థులకు కనీసం 25 పద్యాలు నేర్పే విధంగా ప్రణాళిక తయారు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ పద్మావతి ఈతముక్కల, గౌండ్లపాలెం ప్రధానోపాధ్యాయులు చెంచు పున్నయ్య శ్రీనివాస్ రావు, తదితరులు పాల్గొన్నారు.



## బంగారు బాల్యంపై ప్రత్యేకదృష్టి పెట్టాలి: ఎంపిడిఓ



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారీయా ప్రతిష్టాత్మకంగా చేపట్టిన బంగారుబాల్యం మీద గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పించాలని ఎంపిడిఒ ఎల్.బ్రహ్మయ్య అన్నారు. శనివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బంగారుబాల్యం సర్వేమీద సచివాలయ మహిళా పోలీసులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ మాట్లాడుతూ గ్రామాల్లో 15సంవత్సరాల లోపు డ్రాపవుట్స్ పిల్లలను గుర్తించి బడిలో చేర్పించాలని అదేవిధంగా తల్లిదండ్రులు లేని పిల్లలకు ప్రభుత్వం ద్వారా మౌలిక వసతులు కల్పించడానికి కృషిచేసి బాలికల బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలని బాలికా సంరక్షణకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు అమలుచేస్తున్న పథకాలు ప్రజలకు వివరించి జిల్లా కలెక్టర్ లక్ష్యాలకు అనుగుణంగా బంగారు బాల్యం కార్యక్రమం విజయవంతం చేయడానికి సంబంధిత శాఖలను సమన్వయం చేసుకుని బంగారు బాల్యం సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ బ్రహ్మయ్య, స్వయంకృషి సంస్థ ప్రతినిధి షేక్ నాయబ్ రసూల్, సచివాలయ మహిళా పోలీసు సిబ్బంది ఉన్నారు.

## పోలింగ్ బూత్‌ల పరిశీలన



చిన్నగంజాం, మేజర్‌న్యూస్: మండలంలోని కడవకుదురు, సోపిరాల, సంతరావూరు, పెద పల్లెపాలెం మరియు పెదగంజాం గ్రామ పంచాయతీల్లోని 7పోలింగ్ బూత్‌లను స్పెషల్ డిప్యూటీ కలెక్టర్,104 పర్చూరు అసెంబ్లీ నియోజకవర్గం ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారి లవన్న శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా అయిన మాట్లాడుతూ అయిన మాట్లాడుతూ సదరు 7పోలింగ్ కేంద్రాల్లో 1200ల కంటే ఎక్కువ ఓటర్లు వుండటంతో వాటిని వున్నందున వాటిని రొండుగా విభజన చెయ్యటకు జిల్లా కలెక్టర్‌కు ప్రతిపాదనలు పంపానున్నట్లు తెలిపారు. అలాగే ప్రతిపాదిత కేంద్రలు రొండు కీలోమిటర్లు పరిధిలో వుంటూ ఓటర్లకు అందుబాటులో వుండేలా సూచించడం జరుగుతుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల తహశీల్దార్ జె. ప్రభాకర రావు, ఆర్ఐ దానియేలు, సంబంధిత బిఎల్వోలు, విఆర్ఓలు అమంచి సత్యం, నాగేశ్వరరావు, నాగరాజు, స్థానిక నాయకులు నక్కల వీర రాఘవ, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## విశ్రాంతి ఉద్యోగుల సంఘం నూతన కార్యవర్గ ఎన్నిక



బేస్తవారిపేట, మేజర్‌న్యూస్: మండలంలో జరిగిన స్థానిక విశ్రాంతి ఉద్యోగుల సంఘం సర్వసభ్య సమావేశం సిహెచ్ కోటారెడ్డి అధ్యక్షతను వహించారు. ఈసమావేశంలో 2025-2028 మూడు సంవత్సరాలు కార్యవర్గం ఎన్నికలు నిర్వహించారు. ఎన్నికల అధికారి జి.రవీంద్రనాథరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి సహాయ ఎన్నికల అధికారిగా ఎం ఏ రంగయ్య, పరిశీలకులు ఎస్ విశ్వరూపచారి ఉపాధ్యక్షులుగా హాజరైనారు. సమావేశం నందు ఎన్నికల నిర్వహణ జరపగా సభ్యులందరూ ఏకగ్రీవంగా నూతన కార్యవర్గము ఎన్నుకున్నారు. అధ్యక్షుడు సిహెచ్ కోటారెడ్డి, ఉపాధ్యక్షులు వీరనారాయణ, ప్రసాదరావు, జనరల్ సెక్రెటరీ కేసిహెచ్ వెంకట్రామయ్య, ట్రెజరర్ నంది రెడ్డి ఎన్నుకున్నారు.

## అంగన్వాడీలను ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలి: సూపర్‌వైజర్ పార్వతి

పామూరు, మేజర్‌న్యూస్: వగ్గంపల్లి ఎస్టీ అంగన్వాడీ కేంద్రంలో శనివారం సెక్టార్ అంగన్వాడీ కార్యకర్తల సమావేశం జరిగింది. ఐసిడిఎస్ సూపర్వైజర్ ఎంవిఎస్ పార్వతి అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో 22 మంది కార్యకర్తలు పాల్గొన్నారు. చిన్నారుల చేరికపై తల్లిదండ్రులతో చర్చించి అంగన్వాడీల్లో చేర్పించాలని, కేంద్రాలను శుభ్రంగా ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలని పార్వతి సూచించారు. గర్భిణులు, బాలింతలు, ఎంటిఎప్ పిల్లల వివరాలను ఎఫ్ఆర్ఎస్ ద్వారా నమోదు చేసి పోషకాహారం పంపిణీ చేయాలని పిల్లల హాజరును యాప్‌లలో సమయానికి నమోదు చేయాలని తెలిపారు. అనంతరం కాన్వెంట్‌కు వద్దు అంగన్వాడీ ముద్దు నినాదాలతో బడిబాట ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.



## మానవత కార్యాలయ భవనానికి సహకారం అందించిన శ్యామల మల్లిఖార్జున్



పొదిలి, మేజర్‌న్యూస్: మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ నూతన కార్యాలయ భవనానికి జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం మహిళా అధ్యక్షురాలు వినుకొండ శ్యామల గౌరీ, మల్లికార్జున రావులు శుక్రవారం 25 బస్తాల సిమెంటును అందజేశారు. మానవతా సంస్థ కార్యాలయం నిర్మాణానికి విరాళం ఇచ్చేందుకు ముందుకు వచ్చిన వినుకొండ మల్లికార్జునరావు, వినుకొండ శ్యామల గౌరీ దంపతులకు మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# దేశంలో అప్రకటిత ఎమర్జెన్సీ కొనసాగుతోంది: మాజీ ఎమ్మెల్సీ లక్ష్మణరావు




బాపట్ల, మేజర్‌న్యూస్: దేశంలో అప్రకటిత ఎమర్జెన్సీ కొనసాగు తుందని శాసనమండలి మాజీ సభ్యులు కేఎస్ లక్ష్మణరావు అన్నారు. ప్రోగ్రెస్ స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో శనివారం పుచ్చల పల్లి సుందరయ్య ప్రజాసంఘాల కార్యాలయంలో జరిగిన ఎమర్జెన్సీ నాడు- నేడు అనే అంశంపై జరిగిన కార్యక్రమానికి లక్ష్మణరావు హాజర య్యారు. సందర్భంగా లక్ష్మణరావు మాట్లాడుతూ 1975 జులై 25న ఇందిరాగాంధీ ఎమర్జెన్సీ ప్రకటిస్తే ప్రస్తుతం కేంద్రంలో పాలకులు ఎమర్జెన్సీ విధిం చకుండానే భావ ప్రకటన స్వేచ్ఛను పౌరహక్కుల్ని కాలరాస్తు న్నారు. ఉప చట్టం మీసా చట్టం కంటే పది రెట్లు ఎమర్జెన్సీని తలపించే విధంగా కేంద్రంలో పాలకులు వ్యవహరి స్తున్నతీరు ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తం అవుతుందన్నారు. వీటిపై ప్రజల్లో చైతన్యం కల్పించే విధంగా రాజ్యాంగ విలువల్ని లక్ష్యాలను కాపాడుకోవాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. అనుకోని రీతిలో దేశంలో ఎమర్జెన్సీ పరిస్థితులు లాంటివి ఎదురైతే రాష్ట్రంలో చంద్ర బాబు, పవన్ కళ్యాణ్, జగన్ మోహన్ రెడ్డి బాధ్యత వహించాలన్నారు. దేశవ్యాప్తంగా జరుగుతున్న మతతత్వ బిజెపి విధానాలు ఎమర్జెన్సీ కంటే ఘోరమైన చర్యలను తలపిస్తున్నాయ న్నారు. కేంద్రంలో పాలకులు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలతో మోడీని గద్దె దించే ఎమర్జెన్సీ పరిస్థితి ఏర్పడిందన్నారు. ఆనాడు ఇందిరాగాంధీ ఎమర్జెన్సీ ప్రకటిస్తే నేడు మోడీ వ్యవసాయం ఇతర రంగాలను సైతం కార్పొరేట్లకు అప్పజెప్పే ఎమర్జెన్సీ ని కొనసాగిస్తున్నారన్నారు. రైతు వ్యతిరేక చట్టాలతో బిజెపి వైఖరికి వ్యవసాయం చేయలేని పరిస్థితి ఎదురయ్యే ప్రమా దం ఉందన్నారు. ఈ విధానాలను తిప్పికొట్టేందుకు ప్రజలు కంకణ బద్ధు లు కావాలన్నారు. ఎమర్జెన్సీ లేకపో యినా కేంద్ర ప్రభుత్వ అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక చర్యలకు పాల్పడుతున్న మోడీని గద్దెదించే వరకు నిరంతర పోరాటం చేయాల్సిన అవసరం ఉందన్నారు. అందుకు అభ్యుదయవాదులు ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు.ప్రతినెలా జరిగే ప్రోగ్రెసివ్ స్టడీ సర్కిల్ కార్యక్రమంలో ప్రజాస్వామ్యవాదులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని ఆయన కోరారు. జడ వినయ్ కుమార్ అధ్యక్షత వహించిన స్టడీ సర్కిల్లో విశ్రాంత అధ్యాపకులు కారుమంచి విజయ్ కుమార్, సిఐటియు నాయకులు కొండయ్య కె. శరత్ ,నూతలపాటి కోటేశ్వరరావు, కె. నాగేశ్వర రావు, వై. భాస్కరరావు, అడుగుల పాల్గొన్నారు.



## పంపింగ్ స్కీంకు మరమ్మతులు చేపడతాం

చీరాల, మేజర్‌న్యూస్: మండలంలోని తోటవారిపాలెం పంపింగ్ స్కీం ఎత్తిపోతల పథకాన్ని చీరాల వైఎస్సార్ రైతు అధ్యక్షులు కావూరి రమణారెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడిన రమణారెడ్డి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కాలువకి ఇరువైపులా ఉన్నటువంటి పెద్ద ఇసుక దిబ్బలు దెబ్బతిని అవి చెరువులగా మారాయన్నారు. దీంతో కాలవలో ప్రవహించే నీరు కాస్త ఊట రూపంలో దిగిపోవడంతో కాలువ చివర భూములకు నీరు అందడం లేదని ఆరోపించారు. అదేవిధంగా పంపింగ్ స్కీంలో మోటార్ల దెబ్బ తినడంతో అవి పూర్తిగా పనిచేయడం లేదన్నారు. నీటి మోటార్లకు కూడా మరమ్మతులు చెయాల్సిన అవసరం ఉందన్నారు. అధికారులు సమస్యను గుర్తించి పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో గండూరి వెంకట్రావు, రైతులు ఉన్నారు.

## పూడికతీత పనులు పరిశీలన



పామూరు, మేజర్‌న్యూస్: పామూరు గ్రామపంచాయతీలో శానిటేషన్ ప్రత్యేక డ్రైవ్ కొనసాగుతోంది. కార్యక్రమంలో భాగంగా శనివారం ఎంపీడీవో ఎల్.బ్రహ్మయ్య స్వయంగా పూడికతీత పనులను పరిశీలించారు. సిమెంటు రోడ్లు, డ్రైన్లు ప్రాంతాల్లో జరుగుతున్న పనుల పురోగతిని అడిగి తెలుసు కున్నారు. పనులు నాణ్యతతో వేగంగా పూర్తి చేయాలని సంబంధిత సిబ్బం దిని ఆదేశించారు. నిత్యం మురుగు నిల్వ లేకుండా నీటి నిల్వలు ఏర్పడ కుం డా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రజారోగ్యం దృష్ట్యా శానిటేషన్ విషయ ంలో ఏ మాత్రం నిర్లక్ష్యం సహించేది లేదని స్పష్టం చేశారు. పలు ప్రాంతాల్లో ముట్టడి చేసి స్థానికుల నుంచి ఫీడ్‌బ్యాక్ తీసుకున్నారు. గ్రామ పరిశుభ్రత కలి సిరావాలంటే అధికారులు, కార్మికులు సమిష్టిగా కృషి చేయాలని సూచించారు.

## అమ్మవారిని దర్శించుకున్న పోలీసులు



పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: మండలంలోని చందోలు గ్రామంలో ప్రసిద్ధిగాంచిన శ్రీ బగలాముఖి అమ్మవారి ఆలయానికి బాపట్ల జిల్లా వివిధ స్థాయిలో గల సర్కిల్ ఇన్స్పెక్టర్లు శ్రీనివాసరావు, వెంకటస్వామి, బాలమురలీకృష్ణ, షేక్ నాయబ్ రసూల్ ,అమ్మవారి ఆలయానికి విచ్చేసి అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారి వెంట చందోలు ఎస్సై ఎం శివకుమార్ విచ్చేశారు. వారికి ఆలయం తరఫున ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరిపించి వేదఆశీర్వచనం జరిపించామని ఆలయ కార్య నిర్వహణ అధికారి జి నరసింహమూర్తి ఒక ప్రకటనలో తెలియపరిచారు. అమ్మవారి ఆలయంలో వారాహి నవరాత్ర సందర్భంగా శనివారం స్వప్న వారాహి అలంకారంలో అనేకమంది భక్తులు విచ్చేసి అమ్మవారి దర్శనం చేసుకున్నారు. వీరిలో ఎండోమెంట్ హైకోర్టు స్టాండింగ్ కౌన్సిల్ పద్మావతి ప్రముఖ నాట్యాచార్యుడు మాగులూరి త్రినాధ ఆచారి అమ్మవారిని దర్శించుకున్నారు.

## అతిథి అధ్యాపకుల పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానం

తాళ్లూరు, మేజర్‌న్యూస్: మండల కేంద్రంలోని వూటుకూరి కోటయ్య ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఖాళీగా ఉన్న కెమిస్ట్రీ, ఈ.ఈ.టి (వొకేషనల్) పార్ట్ టైం లెక్చరర్ అతిథి ఆధ్యాపకుల పోస్టులకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఇన్చార్జె ప్రిన్సిపల్ వై.వేణుగోపాల్ శనివారం ఒక ప్రకటనలో తెలియజేశారు. అర్హతగా కలిగిన అభ్యర్థులు తమ ఒరిజనల్ సర్టిఫికెట్లతో కళాశాలలో జూలై 3వ తేదీన బుధవారం ఉదయం 10.00 గంటలు కళాశా లలో హాజరు కావాలని, ప్రభుత్వ నిబంధనల మేరకు ఎంపిక చేస్తామన్నారు.

## అంగన్వాడీ కార్యకర్తలు సమయపాలన పాటించాలి



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: అంగన్వాడి కార్యకర్తలు విధి నిర్వహణ సమయంలో తప్పని సరిగా సమయపాల పాటించాలని కామేపల్లి సెక్టార్ సూపర్వైజర్ ఎల్.విజయ పేర్కొన్నారు. శనివారం మండల పరిధిలోని జనార్ధనపురం గ్రామంలో ఉన్న అంగన్వాడి సెంటర్లో సెక్టార్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నెలవారి వివిధ పౌష్టిక ఆహార రికార్డులను స్టాక్ రిజిస్టర్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ విధి నిర్వహణ సమయంలో అంగన్వాడి కార్యకర్తలు తప్పనిసరిగా యూనిఫామ్ ధరించాలి అన్నారు. కేంద్రాల్లో పిల్లల సంఖ్య తక్కువగా ఉన్నారని పెంచేందుకు కార్యకర్తలు ఆయాలు సహకరిం చాలన్నారు. పౌష్టికాహారం బాలింతలకు గర్భిణీ స్త్రీలకు పిల్లలకు తప్పనిసరిగా వినియోగిం చుకో వాలన్నారు. మధ్యాహ్నం భోజనం మెనూ ప్రకా రం పిల్లలకు అందించాలన్నారు. ఉడకబె ట్టిన కోడిగుడ్లు పిల్లలకు అక్కడే అందించాల న్నారు ఎటువంటి పరిస్థితులైన కోడి గుడ్లను పిల్లలకు ఇంటికి పంపించరాదన్నారు. ఈ కార్యక్రమంలో సెక్టార్ అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.



## అడుసుమల్లి నరసింహులు జన్మదిన వేడుకలు

పామూరు, మేజర్‌న్యూస్: బొట్లగూడూరు పంచాయతీ పరిధిలోని కమ్మవారిపాలెం గ్రామానికి చెందిన అచ్చమాంబ పేరంటాలు అమ్మవారి దేవస్థానం చైర్మన్, తెలుగుదేశం సీనియర్ నేత అడుసుమల్లి నరసింహులు 76వ జన్మదినోత్సవ వేడుకలు శనివారం అమరావతి తుళ్లూరులో జరిగాయి. తెలుగు వారి ఆస్తి పరిరక్షణ సభ వేదికగా గ్రామస్తులు, తెలుగుదేశం శ్రేణులు అధిక సంఖ్యలో హాజరై శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జన్మదిన కేకు కట్ చేశారు. కార్యక్రమంలో వి.శ్రీధర్ బాబు, తులసీరామ్, అనిల్, ప్రసాద్, రామారావు, వెంకయ్య, నరసింహారావు, నరేష్, హరి తదితరులు పాల్గొన్నారు.



## ఖాజాబీకి కదిరి పార్థసారధి నివాళి

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని శీలంవారిపల్లె గ్రామానికి చెందిన షేక్ ఖాజాబీ మృతి బాధాకరమని కదిరి బాబురావు విద్యాసంస్థల సెక్రటరీ, కరస్పాండెంట్ కదిరి పార్థసారథి అన్నారు. గత అనారోగ్యంతో బాధపడుతున్న ఖాజాబీ శనివారం మృతి చెందిన విషయం తెలిసిన పార్థసారథి శనివారం ఉదయం ఖాజాబీ భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. అనంతరం ఖాజాబీ కుమారులను కుటుంబసభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేసి గ్రామంలో అందరిని ఆప్యాయంగా పలకరిస్తూ బాగుండేవారని ధైర్యంగా ఉండాలని కుటుంబసభ్యులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కదిరి పార్థసారథి వెంట కళాశాల డీన్ డాక్టర్ పి.వీరన్నగౌడ్, మాజీ ఎఎంసి డైరెక్టర్ మోబీనా మౌలాలి, కుటుంబ సభ్యులు, గ్రామస్థులు ఉన్నారు.

## గ్రామీణ ప్రాంతాలలో పారిశుద్ధ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

జరుగుమల్లి, మేజర్‌న్యూస్: గ్రామీణ ప్రాంతాల్లో పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఎంపీడీవో ఎంవి రమణమూర్తి పేర్కొన్నారు. శనివారం మండల పరిధిలోని జరుగుమల్లి, చిలుకూరుపాడు గ్రామాలలో స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ 2025 కార్యక్రమంలో భాగంగా కేంద్ర బృందం జి.రవివర్మ, బి.పద్మిని, మధుమిత, జి.సుధీర్ పర్యటించి నట్టు ఎంపీడీవో ఈ సందర్భంగా తెలిపారు. అయితే గ్రామంలో పారిశుధ్యం, మురుగు నీటి నిర్వహణ తడి చెత్త పొడి చెత్త సక్రమ నిర్వహణ మరుగుదొడ్ల వినియోగం విచారణ చేసి కుటుంబం వారితో విచారణ చేయుట ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అన్నారు. అంగన్వాడి సెంటర్లో మరుగుదొడ్లు, పాఠశాల మరుగుదొడ్ల వినియోగం, పారి శుధ్య నిర్వహణ, ప్రార్ధన మందిరాలు వద్ద పారిశుధ్యం పరిస్థితుల గురించి సర్వే నిర్వహించి ఆయా గ్రామ పం చాయతీకి ర్యాంకు ఇవ్వడం జరుగుతుందని ఈ సంద ర్భంగా ఎంపీడీవో తెలియపరిచారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీ డీవో కామేశ్వరరావు, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ రాజు పాల్గొన్నారు.

